18 సూర్య
www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
గురువారం 20 మార్చి 2025 పేజీలు : 11

# అన్ని వర్గాల సంక్షేమ బడ్జెట్

## ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 19) : అన్ని వర్గాల సంక్షేమంతో పాటు రాష్ట్రంలో అభివృద్ధి కోసం తపిస్తూ క్రోడీకరించబడిన బడ్జెట్ ను ప్రభుత్వం 2025- 26 కోసం తయారుచేసి శాసన సభ , శాసన మండలి ముందుంచింది. విద్య, వైద్యం, వ్యవసాయ, పారిశ్రామిక రంగాలతో పాటు రైతులు, ఉద్యోగులు మహిళలు, బడుగు బలహీనవర్గాలు, విద్యార్థులు, కార్మికుల అభ్యున్నతి కోసం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో తయారైన బడ్జెట్ ను మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబులు ప్రవేశపెట్టారు. గ్రామీణ ప్రాంతాలు మరియు పట్టణ ప్రాంతాలు ఇతోదికంగా అభివృద్ధి చెందేందుకు బడ్జెట్ ఫలాలు దోహదం చేస్తాయి. బడ్జెట్‌పై కొందరి రన్నింగ్ కామెంట్రీలు అటు ఉంచితే ఆర్థిక స్థితిగతులు సరిగా లేకున్నా తెలంగాణ సమాజం సర్వతో ముఖాభివృద్ధి కోసం ఈ బడ్జెట్ దోహదం చేస్తుందని మహేందర్‌రెడ్డి అన్నారు.

# లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్‌కు ఆమోదం

- పట్టుబట్టి సాధించిన షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్
- రూ.266.65 కోట్లుతో పాలనాపరమైన అనుమతి
- హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 19) : అన్నదాతకు సాగునీరు. జిల్లా వాసులకు తాగునీరు అందించే లక్ష్యంతో నిర్మించ తలపెట్టిన లక్ష్మి దేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణంలో జాప్యాన్ని వ్యతిరేకిస్తూ... దాదాపు దశాబ్ద కాలంగా షాద్‌నగర్ ప్రస్తుత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన ఉద్యమాలు, పోరాటాలు అన్నీ ఇన్నీ కావు. ప్రాజెక్టు నిర్మాణ o చేపట్టాలని ఆయన చేసిన పోరాటాలు, అందించిన మెమోరానీడాలు, పవర్ ప్రెజెంటేషన్లతో పాటు వివిధ రకాల కార్యక్రమాల ఫలితంగానే నేడు ఆయన ఎమ్మెల్యేగా కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడంతో లక్ష్మీ దేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణం కల సాకారమైంది. పట్టు

మిగతా 2లో

# ‘ఫ్యూచర్’పై ఫోకస్





- అందులో భాగంగానే ఏఐ నిర్మాణానికి ప్రాధాన్యత
- తలసరి ఆదాయం, స్థూల ఉత్పత్తిలో రంగారెడ్డి టాప్
- అయినా పాలమూరు- రంగారెడ్డికి కేటాయింపుల్లేవ్
- లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు నిర్మాణానికి సానుకూల నిర్ణయం

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 19) : తెలంగాణకు వచ్చే ఆదాయం మొత్తంలో రంగారెడ్డి జిల్లా నుంచే అగ్రభాగాన ఉన్నట్లు బుధవారం నాడు రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలియపర్చింది. గత 2023-24 ఆర్థిక సంవత్సరంలో జిల్లా తలసరి ఆదాయం రాష్ట్రంలోనే అగ్రబాగాన ఉండగా వికారాబాద్ జిల్లా తలసరి ఆదాయం ఆఖర్లో నిలిచినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అదేవిధంగా జాతీయ స్థూల ఉత్పత్తిలో రంగారెడ్డి జిల్లానే టాప్‌లో కొనసాగుతుండగా... రంగారెడ్డి జిల్లా నుంచి విడదీయబడి కొత్త జిల్లాగా రూపొందిన వికారాబాద్ జిల్లా 21వ ర్యాంకులో ఉంది. రంగారెడ్డిలో రూ.3,17,898 కోట్లు ఉండగా వికారాబాద్ రూ.22,066 కోట్లు ఉన్నట్లు బడ్జెట్ ద్వారా వివరించారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ప్రధానంగా ఉపయోగించే విద్యుత్‌కు సంబంధించి హైదరాబాద్‌కు దగ్గర్లో ఉన్న రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలో ఎన్ని కంపెనీలు పెట్టారు. వీటి ద్వారా ఎన్ని ఉద్యోగాలు ఇచ్చామనే విషయాన్ని సైతం బడ్జెట్ సందర్భంగా ప్రభుత్వం తెలిపింది. విద్యుత్ కనెక్షన్ల వారీగా సరఫరా... జిల్లాలో పెట్టుబడితో ఏర్పాడిన కంపెనీల ద్వారా ఉద్యోగాల కల్పన, మైనింగ్ ద్వారా వచ్చిన ఆదాయాలను వివరంగా తెలిపింది ప్రభుత్వం. అంతేకాకుండా తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతాంశంగా భావిస్తున్న ఫోర్త్ సీటీ ఏర్పాటుతో కలిగే ప్రయోజనాలు, జిల్లాలోని పశు సంపద ఉత్పత్తి, చేపల పెంపకం, అమ్మకానికి, ఎగుమతులకు కావాల్సిన మార్కెట్ నిర్మానాల కోసం బడ్జెట్‌లో పొందుపర్చినట్లు ప్రభుత్వం తెలిపింది. అయితే రంగారెడ్డి, నల్లగొండ జిల్లాలకు సాగునీరు, తాగునీరు అందిస్తుందని భావిస్తున్న పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి ప్రత్యేకంగా నిధులను కేటాయించకపోవడంపై ఆ రెండు జిల్లాల రైతుల్లో కొంత ఆందోళన కల్గించే అంశంగా విశ్లేషకులు భావిస్తున్నారు.

**చూపులన్నీ ఫ్యూచర్ సిటీ పైనే**

తెలంగాణ రాష్ట్రంలో మరో మహా నగరాన్ని నిర్మించాలని భావిస్తున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఈ నగరాన్ని ప్రపంచంలోని అత్యుత్తమ నగరాలతో పోటిపడేలా, కాలుష్య రహితంగా, అత్యంత ఆధునికంగా, సకల సదుపాయాల కల్పనతో రూపొందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తుంది. 56 గ్రామాల్లో, 765 చ.కి.మీ విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తున్న ఈ మెగా అర్బన్ ప్రాజెక్టును పర్యవేక్షించడానికి ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ (ఎఫ్సీడీఏ) ఏర్పాటు చేశారు. ఇందులో అంతర్భాగంగా 200 ఎకరాలలో ప్రత్యేకంగా ఏఐ సిటీని నిర్మిస్తామని ప్రభుత్వం తెలిపారు. ఈ ఏఐ సిటీ ప్రపంచంలోని పారిశ్రామిక దిగ్గజ కంపెనీలకు కేంద్రంగా మారుతుందని, అందులో చోటు చేసుకోబోతున్న ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖకు ఈ బడ్జెట్లో రూ.774 కోట్ల ప్రతిపాదించింది ప్రభుత్వం.

పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగమైన లక్ష్మిదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణాన్ని ప్రభుత్వం సత్వరమే చేపట్టేందుకు చర్చలు చేపడుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇందుకోసం ప్రత్యేకమైన నిధులు కేటాయిస్తున్నట్లు స్పష్టం చేయలేదు. కాగా మూసీ ప్రాజెక్టు పరిధిలోని బునాదిగాని కాలువ పునరుద్ధరణ పనులకు రెండు వందల అరవై ఆరు కోట్ల అరవై ఐదు లక్షల రూపాయలతో (266.65 కోట్లు) పాలనాపరమైన అనుమతి ఇవ్వడం జరిగిందని ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రం నుంచి భారీగా చేపల ఎగుమతిని ప్రోత్సహించడానికి రంగారెడ్డి జిల్లా కొహెడలో ఎక్స్ పోర్ట్ ఓరియెంటెడ్

మిగతా 2లో

# ‘ఎక్స్’ ట్రాలోద్దు

- ఆధారాలు లేకుండా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెడితే జైలుకే ...
- ఎలాంటి ఆధారాలు లేకుండా పోస్టులు పెడితే చర్యలు తప్పవు
- బెట్టింగ్ ఆడిన బెట్టింగ్ ఆడాలని ప్రచారాలు చేసిన ఊరుకునేది లేదు
- జుగుప్సాకర పోస్టు పెడితే ఇక అంతే..!
- సోషల్ మీడియా పోస్టులపై ఉక్కుపాదం
- కఠిన శిక్షల అమలు దిశగా చట్టాలు
- ‘ఎక్స్’ ఫాలోవర్స్ ను ప్రశ్నించే అవకాశం
- వాట్సాప్ గ్రూపులపైనా పోలీసుల నిఘా
- చట్టపరమైన చర్యలు తీసుకుంటాం : ఏసీపీ బి.శ్రీనివాస్ రెడ్డి

3 లో



సోషల్ మీడియా గ్యాంగ్ పేట్రేగిపోతోంది. వాక్ స్వాతంత్రం పేరుతో జుగు ప్సాకర పోస్టులతో చెలరే గిపోతోంది. మానవ సంబంధాలకు మాయని మచ్చ తెచ్చే విధంగా పోస్టులు పెడుతూ పైశాచిక ఆనందం పొందు తోంది. సభ్య సమాజం సిగ్గుపడేలా, నిస్సిగ్గుగా, నిర్లజ్జగా పోస్టులు పెడుతుంది. వాట్సప్, ఫేస్బుక్, ఎక్స్‌లను వేదికలుగా చేసుకొని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోంది. ప్రతిపక్షాలు మరో అడుగు ముందుకేసి రాష్ట్ర ప్రభుత్వంపై అవాస్తవాలను ఫోటోల రూపంలో కానీ, వీడియోల రూపంలో కానీ షేర్ చేస్తూ బురద జల్లుతోంది. సోషల్ మీడియా నేరాలపై మేడ్చల్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ బి.శ్రీనివాస్ రెడ్డి ఉక్కుపాదం మోపనున్నారు. ఫేక్ వార్తలను సోషల్ మీడియాలో పోస్టు చేస్తే ఆ పోస్టుల తగ్గట్టు ఆయా సెక్షన్ల కింద పోస్ట్ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. అసభ్యకర పదజాలంతో పోస్టులు పెట్టినవారు ఎవరైనా, ఎంతటి వారైనా రంక్షించే ప్రసక్తే లేదని ఏసీపీ బి.శ్రీనివాస్ రెడ్డి హెచ్చరిస్తున్నారు.మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 19).

### ప్రజా ప్రభుత్వంలో విద్యా అభివృద్ధికి

# ప్రాధాన్యత లేదా

-కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యా రంగానికి నిధుల కేటాయింపులో తీవ్ర అన్యాయం

- ఏఐ ఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్



మేడిపల్లి మేజర్ న్యూస్ (మార్చ్ 19)ః కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో విద్యారంగానికి నిధుల కేటాయింపులో ప్రాధాన్యత కరువైందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం 3,04,965 లక్షల కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టగా విద్యారంగానికి కేవలం 23,108 కోట్లు మాత్రమే కేటాయించారని 7.5% నిధులు మాత్రమే విద్యకు కేటాయించిందని, గత బడ్జెట్ కి ఈ బడ్జెట్ కి కేవలం 0.2%నిధులు కేవలం 1816కోట్లు మాత్రమే పెంచారని అన్నారు. ఇవి ఏ మేరకు విద్యారంగ అభివృద్ధికి సరిపోవని, కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో విద్యకు 15%నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారని కానీ రెండవ బడ్జెట్ కేటాయింపులో

మిగతా 2లో

# ఆశ వర్కర్ల సమస్యలపై జిల్లా కలెక్టరేట్ ముట్టడి

- ఆశా వర్కర్లకు రూ.. 18000 ఫిక్స్ వేతనం ప్రకటించాలని డిమాండ్
- ఉద్యోగ భద్రత పిఎఫ్ ఈఎస్ఐ వంటి హక్కులు కల్పించాల్సిన అవసరం
- నిరసన సందర్భంగా 300 మంది ఆశా వర్కర్ల అరెస్ట్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి, 19) : తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లు తమ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని బుధవారం ముట్టడించారు. సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసనలో వర్కర్లు తమ న్యాయమైన హక్కుల కోసం గళమెత్తారు. పోలీసులు ఆశాలను అడ్డుకొని,వివిధ పోలీస్ స్టేషన్‌లకు తరలిం చారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏ. అశోక్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి. ఆశా వర్కర్లకు రూ. 18,000/- ఫిక్స్ వేతనం అమలు చేయాలి. అలాగే, పీఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్, ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ, బీఆర్ఎస్ హయాంలో ఆశాలకు అన్యాయం జరిగిందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి మెరుగవుతుందని ఆశించాం. కానీ ఇప్పటికీ వేతనాలు పెంచలేదు, ఉద్యోగ భద్రతపై స్పష్టత ఇవ్వలేదు అని ప్రభుత్వ వైఖరిని తప్పుపట్టారు. సీఐటీయూ జిల్లా కోశాధికారి కె. ఉన్నీకృష్ణన్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో నిరసన హక్కుగా ఉంటే, ఆశా వర్కర్లను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి చెరిగిపోని మచ్చ అని అన్నారు. ఈ నిరసనలో 300 మంది ఆశా వర్కర్లతో పాటు సీఐటీయూ జిల్లా నాయకులు రాజశేఖర్ లింగస్వామి అరెస్టయ్యారు. వీరిని వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ శామీర్పేట్ కార్యదర్శి కృష్ణప్ప డిమాండ్ చేశారు.

## ఉపాధి కూలీలపెండింగ్ వేతనాలు చెల్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం ఎందుకు : బుద్దుల జంగయ్య





షాబాద్ మేజర్ న్యూస్ ( మార్చ్ 19 ) :మాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో పనిచేస్తున్నటువంటి కూలీల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా షాబాద్ మండల పరిధిలో మన్ మర్రి

గ్రామంలో జరుగుతున్న వాలు కట్టల ఉపాధి పనులను సిపిఐ షాబాద్ మండల కార్యదర్శి ఎన్ జంగయ్య గ్రామ కార్యదర్శి నర్సిములతో కలిసి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పేదలకు పని దినాలు కావాలని దానికో చట్టం కావాలని పెద్ద ఎత్తున పోరాటం చేసి 2005లో ఎన్ఆర్ఈజీఎస్ ను సాధించడం జరిగిందని ఆయన తెలిపారు. యూపీఏ గవర్నమెంట్ హయాంలో వచ్చిన ఈ పథకం పేదలకు వలసల నివారణ కోసం ఉపయోగపడ్డదని ఏ ఊరు కావూరు పనులు చేసుకుని ఊళ్లోనే ఉంటూ జీవనం సాగిస్తున్న పరిస్థితి ఉందని అట్లాంటి ఈ పథకం 2013 వరకు బ్రహ్మాండంగా పనులు జరిగాయని కానీ 2014లో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి పథకానికి నిధుల కోత విధించడం పథకాన్ని నిర్లక్ష్యం చేయడం ఉద్యోగులను తొలగించడం జరుగుతుందని భవిష్యత్తులో ఈ పథకాన్ని ఎత్తేసి దిశలో మోడీ ప్రభుత్వం ఆలోచన చేస్తుందని దీని అరికట్టాల్సిన బాధ్యత దేశ ప్రజల అందరిపై ఉందని ఆయన అన్నారు.

ఉదయమే లేచి పేదలు పనులకు పోతున్నారని ఎర్ర తెండలో పనులు చేస్తున్న వారికి కూలి గిట్టుబాటు కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 200 రోజులు పనులు కల్పించి రోజు కూలి 700 ఇవ్వాలని దాంతోపాటు పనులు చేయడానికి పారా గడ్డపార ప్రభుత్వమే ఇవ్వాలని రవాణా సౌకర్యం కూడా కల్పించాలని మంచినీళ్లు పిల్లల ఆడిపించడానికి ఆయాలు నీడ కోసం టెంటు వైద్య కిట్టు తదిత సౌకర్యాలు అన్నీ కూడా ఉండాలని కానీ అవి ఏమీ లేవని వెంటనే అవన్నీ ఏర్పాటు చేయాలని పెండింగ్లో ఉన్న వేతనాలను కూడా వెంటనే కూలీల అకౌంట్లో వెయ్యాలి అనిఆయన డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తుందని సంబంధితఅధికారులను ప్రభుత్వాలను ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిక్షపతి, వెంకటేష్, నర్సింలు, నర్సింలు, లక్ష్మమ్మ ,మణెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా ప్రభుత్వంలో విద్యా అభివృద్ధికి

# ప్రాధాన్యత లేదా

**మొదటిపేజీ తరువాయి...** కూడా ఇచ్చిన హామీ మేరకు కూడా నిధులు కేటాయించకపోవడం సరికాదని, బడ్జెట్ ప్రసంగంలో ఉన్నత విద్య బలోపేతం ప్రభుత్వ యూనివర్సిటీల అభివృద్ధి ఊసే లేక పోవడం శోచనీయమని అన్నారు. ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటు ప్రతిష్టాత్మకంగా చేస్తున్నామని 11వేల కోట్లు కేటాయించామని చెపుతున్నారని మరి ఇప్పటికే ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవి,గురుకులాలు మోడల్ స్కూల్,మైనార్టీ స్కూళ్ళ ప్రభుత్వ పాఠశాలలు,జూనియర్ డిగ్రీ కళాశాలల్లో మౌలిక వసతులకు ప్రత్యేక నిధుల ఊసే ఎత్తకుండా,సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీల పెంపు,అద్దె భవనాల్లో నిర్వహణలో ఉన్న వాటికి కొత్త భవనాల నిర్మాణానికి నిధుల కేటాయింపు చేయకపోవడం సరికాదని తెలిపారు.ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలే 8000కోట్లు పెండింగ్ లో ఉన్నాయని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో విద్యార్థులకు ల్యాప్ టాప్ లు, విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు ఇస్తామని చెప్పారనిఈ సందర్బంగా గుర్తు చేశారు.మండలానికి ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటుపై ప్రకటన దానికి నిధుల కేటాయింపు పై బడ్జెట్ లో మాట కూడా లేదని, బిఆర్ఎస్ పాలనలో విద్యారంగం నిర్వీర్యం అయిందని నిధుల కేటాయింపు లేదని కాంగ్రెస్ ప్రజా పాలనలో విద్యాశాఖ సి ఎం రేవంత్ రెడ్డి వద్ద ఉంది కాబట్టి నిధులు అధికంగా విద్య శాఖకు కేటాయిస్తారని ఆశిస్తే కాంగ్రెస్ కూడా విద్యను నిర్వీర్యం చేసే విధంగా నిధుల కేటాయింపు చేసిందని, వెంటనే బడ్జెట్ లో విద్యారంగానికి కేటాయించిన నిధులను సవరించి విద్యారంగానికి అధిక శాతం నిధులు కేటాయించేలా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

## పనిచేసే కార్యకర్తలను బీజేపీ పార్టీ గుర్తిస్తుంది



శంషాబాద్, మేజర్ న్యూస్ (మార్చ్ 19) : పనిచేసే కార్యకర్తలను భారతీయ జనతా పార్టీ గుర్తించి తగిన ప్రాధాన్యత కల్పిస్తుందని పాలమాకుల గ్రామ మాజీ ఉపసర్పంచ్ అరేందర్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా బీజేపీ గ్రామీణ అధ్యక్షులుగా పంతంగి రాజగోపాల్ గౌడ్ ని ఎన్నిక చేసిన నేపథ్యంలో పాల్మాకుల గ్రామ మాజీ ఉపసర్పంచ్ హరీందర్ గౌడ్ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారతీయ జనతా పార్టీలో పనిచేస్తున్న కార్యకర్తలను గుర్తించి సంస్థ స్థానం కల్పిస్తుందని అందుకు పంతంగి రాజు గోపాల్ గౌడ్ కి రంగారెడ్డి జిల్లా గ్రామీణ అధ్యక్షులుగా నియమించడమే ఒక నిదర్శనమని అన్నారు. భారతీయ జనతా పార్టీ తెలంగాణలో అధికారం చేపట్టడమే లక్ష్యంగా పనిచేస్తుందని ఈ సందర్భంగా అరేందర్ గౌడ్ అన్నారు.

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కలిసిన పంతంగి రాజగోపాల్ గౌడ్



శంషాబాద్, మేజర్ న్యూస్ ( మార్చ్ 19) : కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని నూతనంగా ఎన్నికైన రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ గ్రామీణ అధ్యక్షులు పంతంగి రాజు భూపాల్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలుసుకొన్నారు ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ... నూతనంగా రంగారెడ్డి జిల్లా బిజెపి గ్రామీణ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన రాజగోపాల్ గౌడ్ ని అభినందించారు. భారతీయ జనతా పార్టీ మనకు ఇచ్చిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా విషానిర్దేశం చేశారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



కందుకూరు, మేజర్ న్యూస్ (మార్చి 19): పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకుని బుధవారంముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కందుకూరు గ్రామానికి చెందిన గాదె శివ కులమతాలకు అతీతంగా కందుకూరు మండల కేంద్రంలోని మసీదులో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో ముస్లీం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# 'ఫ్యూచర్'పై ఫోకస్

**మొదటిపేజీ తరువాయి...** హోల్ సేల్ చేపల మార్కెట్ను రూ.47 కోట్ల వ్యయంతో... రాష్ట్రంలో మేలు జాతి పాడిపశువులను వృద్ధి చేయడానికి రంగారెడ్డి జిల్లా కంసాన్ పల్లిలో ఒక క్రొత్త ఫ్రోజెన్ సెమన్ బుల్ స్టేషన్ ను రూ.21.06 కోట్లు వ్యయంతో నిర్మిస్తామని, ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్లో ప్రస్తావించింది. దీనిని అతిత్వరలోనే అందుబాటులోకి తెస్తామని, దీని ద్వారా సంవత్సరానికి సుమారు 10 లక్షల ఫ్రోజెన్ సెమన్ డోసుల ఉత్పత్తి సామర్థ్యం ఏర్పటు చేస్తామని ప్రభుత్వం తెలిపింది.

*గ్రీన్ ఫీల్డ్ ఫార్మా క్లస్టర్ల ఏర్పాటు*

జిల్లా పరిధిలో గ్రీన్ ఫీల్డ్ ఫార్మా క్లస్టర్లు ఏర్పాటు చేయాలని భావిస్తున్నాం. ఔషధాల తయారీ కంపెనీలకు, బయోటెక్, లైఫ్ సైన్సెస్ కంపెనీలకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించి గ్రీన్ ఫీల్డ్ ఫార్మా క్లస్టర్ల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. యాంటీ బయాటిక్స్, సింథటిక్ డ్రగ్స్, వ్యాక్సిన్లు, న్యూట్రాస్యూటికల్స్, హెర్బల్ ఔషధ ఉత్పత్తులు, కాస్మోటిక్స్ సంబంధిత ఉత్పత్తులన్నింటికీ ఫార్మా సిటీలో ప్రాధాన్యత ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది.

***34,321 మందికి ఉపాధి***

రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో పెట్టుబడి సహాయంతో ఏర్పాటు చేసిన కంపెనీల ద్వారా మొత్తంగా 34,321 మందికి ఉపాధి అవకాశం కల్పించినట్లు ప్రభుత్వం వివరించింది. రంగారెడ్డి జిల్లా చందనవెల్లిలో రూ.250 కోట్లతో కంట్రోల్ డాటా సెంటర్ లిమిటెడ్ కంపెనీ ద్వారా 120 మందికి... రూ.153 కోట్లతో వెంకటేశ్వర ఫ్లెక్స్ ఫ్యాక్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ద్వారా 530 మందికి ఉద్యోగాలు కల్పించినట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. హర్డ్వేర్ పార్క్ ఫేజు-2లో రూ.101.11 కోట్ల వ్యయంతో ఆస్కో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఏర్పాటుతో 150 మందికి, చిన్న, మధ్య తరహా పెట్టుబడితో ఇప్పటి వరకు జిల్లాలో రూ.25,602 కోట్ల వ్యయంతో 1,783 యూనిట్స్ ఏర్పాటు చేసి 1,07,002 మందికి ఉపాధి కల్పించినట్లు పేర్కొన్నది. వికారాబాద్ జిలాలో రూ.1,024కోట్ల వ్యయంతో 667 యూనిట్స్లో 7266 మందికి ఉపాధి అవకాశాలు కల్పించామని తెలిపిన రాష్ట్ర ప్రభుత్వం... 2024-25 ఆర్థిక సంవత్సరంలో రంగారెడ్డిలో రూ.5,155.35 కోట్ల వ్యయంతో 130 యూనిట్స్ ఏర్పాటు చేయగా 8,857 మందికి... వికారాబాద్ జిల్లాలో రూ.58.11కోట్లతో 56 యూనిట్స్లో 396 మందికి ఉపాధి అవకాశాలు కల్పించినట్లు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా... జిల్లాలోని ఖనిజ సంపద ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాబడి ఎంత చేయాలి... ఇప్పటి వరకు ఎంత చేశారనే వివరాలు బడ్జెట్లో ప్రవేశపెట్టారు.

## లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్కు ఆమోదం

**మొదటిపేజీ తరువాయి...**వదలని విక్రమార్కుడిలా ఆయన చేసిన ఉద్యమాల కృషి ఫలితంగా నేడు ఈ రిజర్వాయర్ నిర్మాణాన్ని చేపట్టేందుకు ముందుకు వచ్చిందని చెప్పాలి. అంతే కాకుండా మూసీ ప్రాజెక్టు పరిధిలోని బునాదిగాని కాలువ పునరుద్ధరణ పనులకు రూ. 266.65 కోట్లు, పాలనాపరమైన అనుమతి ఇచ్చారు. అసెంబ్లీలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విజ్ఞప్తి మేరకు లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ను యుద్ధ ప్రాతిపదికన నిర్మించేందుకు ప్రభుత్వం ముందుకు వ స్తుందని ప్రకటించడంతో స్థానిక నాయకులు, ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ రిజర్వాయర్ కోసం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన కృషిని స్థానికులు కొనియాడారు.

# విద్యతోనే విలువలు....

**మంచి చదువులు చదివినప్పుడే ఏ రంగంలోనైనా రాణించగలం : గన్నెపాగ నర్సింగ్ రావు**






మొయినాబాద్ మేజర్ న్యూస్ (మార్చి 19) ప్రతి ఒక్క పౌరుడు విలువలతో కూడిన విద్యను అభ్యసించినప్పుడే విద్యార్థులకు సమాజంలో మంచి భవిష్యత్తు ఉంటుందని చదువుతోనే యువకులు ఏ రంగంలోనైనా రాణించగలుగుతారని మండల కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షుడు గన్నపాగ నర్సింగ్ రావు అన్నారు బుధవారం మండల పరిధిలోని చిన్న మంగళారం గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రధాన్ ఉపాధ్యాయుడు వెంకటయ్య ఆధ్వర్యంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎగ్జామ్ పాడ్స్ జామెంట్రీ బాక్స్ పెన్నులు గన్నెపాగ నర్సింగ్ రావు ఉచితంగా అందించారు మాట్లాడుతూ సమాజంలో విద్యకు విలువ పెరిగిందని చదువు ఉన్నప్రాధాన్యత ప్రతి ఒక్కరు గమనించి చిన్నతనం నుండే విద్యార్థులు విలువలతో కూడిన విద్యను అభ్యసించినప్పుడే పౌరులకు సమాజం పట్ల బాధ్యత విలువలు పెరుగుతాయని ఆయన అన్నారు ముఖ్యంగా విద్యార్థులకు పునాది పాఠశాలనే కాబట్టి విద్య పట్ల నిర్లక్ష్యం వహించకుండా విద్యార్థులు మంచి చదువుకు పునాదులు వేసుకోవాలని విద్యార్థులకు ఆయన సూచించారు తమ గ్రామంలోని పదవ తరగతిలో విద్యార్థులు మంచి మార్కులు సాధించి గ్రామానికి తమ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం వివిధ రాజకీయ పార్టీల నాయకులు గ్రామ పెద్దలు నాగులపల్లి రాములు బట్టు మల్లేష్ కొంగండ్ల యాదయ్య బుర్ర శంకరయ్య మొండి ఆనందం ఆంజనేయులు రాజు రాములు బట్టు రామచందర్ రత్నం మంగలి ప్రభు ప్రసాద్ పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి



శంకర్పల్లి మేజర్ న్యూస్ (మార్చ్ 19) గుర్తుతెలియని వాహనం వెనుక వైపు నుండి ఢీకొనడంతో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన శంకర్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శంకర్పల్లి మండలం పిల్లిగుండ్ల లో నివాసముంటున్న హర్షవర్ధన్ రెడ్డి (30) సివిల్ ఇంజనీర్ గా సుభిషి గ్రూప్స్ లో పనిచేస్తున్నాడు. కాగా శంకరపల్లి లోని సుభిష గ్రూప్స్ వారు నిర్మించే అపార్ట్మెంట్లో పని ముగించుకొని మంగళవారం అర్ధరాత్రి దాటాక శంకర్పల్లి నుండి పిల్లిగుండ్లకు బైకుపై వెళుతుండగా, బుల్కపూర్ అండర్ పాస్ వద్ద హర్షవర్ధన్ రెడ్డి బైకును వెనుక నుండి గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో హర్షవర్ధన్ కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే నగరంలోని కాంటినెంటల్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే చనిపోయాడు. మృతుని కుటుంబీకుల ఫిర్యాదు మేరకు శంకరపల్లి సీఐ శ్రీనివాస్ గౌడ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# 'ఎక్స్' ట్రాలోద్దు

● ఆధారాలు లేకుండా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెడితే జైలుకే ... ● ఎలాంటి ఆధారాలు లేకుండా పోస్టులు పెడితే చర్యలు తప్పవు ● బెట్టింగ్ ఆడిన బెట్టింగ్ ఆడాలని ప్రచారాలు చేసిన ఊరుకునేది లేదు ● జుగుప్సాకర పోస్టు పెడితే ఇక అంతే..! ● సోషల్ మీడియా పోస్టులపై ఉక్కుపాదం ● కఠిన శిక్షల అమలు దిశగా చట్టాలు ● 'ఎక్స్' ఫాలోవర్స్ ను ప్రశ్నించే అవకాశం ● వాట్సాప్ గ్రూపులపైనా పోలీసుల నిఘా ● చట్టపరమైన చర్యలు తీసుకుంటాం : ఏసీపీ బి.శ్రీనివాస్ రెడ్డి




**మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 19) :**
సామాజిక మాధ్యమాల్లో దురుద్దేశపూర్వకంగా, అసభ్యకర పోస్టులు పెడితే పోస్టులు పెట్టిన వారిపై శిక్షలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కఠినతరం చేస్తుంది. పోలీసులు కేవలం 41ఎ నోటీసులిచ్చి పంపేస్తారన్న ధోరణి నుంచి బయటకు రావాల్సిన అవసరం ఉంది. సోషల్ మీడియాలో రెచ్చిపోతే ఇక కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందన్న విషయాన్ని యువత తెలుసుకోవాలని పలువురు విశ్లేషకులు సూచిస్తున్నారు. వాక్ స్వాతంత్రాన్ని అడ్డుపెట్టుకుని చెలరేగింపుతున్న కొంతమంది వ్యక్తుల కారణంగా సమాజంలో చెలరేగుతున్న అలజడిని నియంత్రించేందుకు పోలీసులు శ్రీకారం చుట్టారు.

**అసభ్యకర పోస్టులు పెడుతూ...:**
సోషల్ మీడియాలో కొంతమంది కన్నూమిన్నూ కానక, ఉచ్ఛనీచాలు మరచి... అవతలి వ్యక్తులను ఇష్టానుసారం తిడుతూ.. మార్ఫింగ్ ఫొటోలు పెడుతూ... పైశాచిక ఆనందం పొందుతున్నారు. వాట్సాప్, ఫేస్బుక్, ఎక్స్ వంటి వాటితో పాటు న్యూస్ వెబ్సైట్లు, వివిధ యూట్యూబ్ ఛానళ్లల్లో సైతం అందులోని అంశాలతో సంబంధం లేకుండా విషం చిమ్ముతూ అసభ్యకర పదజాలంతో కామెంట్లు పెడుతున్నారు. ఒక్కో సందర్భంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా ప్రభుత్వంలోని ప్రముఖులు, వారి కుటుంబ సభ్యులే లక్ష్యంగా దూషణలతో దాడి చేస్తున్నారు. దీనిపై తీవ్రంగా స్పందిస్తున్న ప్రభుత్వం అబద్ధపు ప్రసరాలకు కార ణమైన వారిపై ఉక్కు పాదం మోపేందుకు అవసరమైన చర్యలు ప్రారంభించింది.

**అసభ్య పోస్టులపై ఉక్కుపాదం :**
సోషల్ మీడియా పోస్టులపై పోలీసులు ఉక్కుపాదం మోపనున్నారు. వాక్ స్వాతంత్ర్యం పేరుతో ఇష్టారీతిన తీవ్ర వ్యాఖ్యలను పోస్టు చేసే వారిపై కేసులు నమోదు చేయనున్నారు. ఐటీ, బీఎన్ఎస్ చట్టాల్లోని కఠినమైన సెక్షన్లను జోడించేందుకు సిద్ధమవుతున్నారు. దీంతో అరాచకవాదుల ఆట కట్టించే వీలుందని భావిస్తున్నారు. వాక్ స్వాతంత్రం పేరుతో తప్పుడు పోస్టులు పెట్టిన వారు ఎక్కడున్నా తీసుకువచ్చి విచారించి తగిన విధంగా రాజ్యాంగబద్ధంగా శిక్షించేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు.

**కౌన్సెలింగ్‌కు ఏర్పాట్లు..:**
సామాజిక మాధ్యమాల్లో తరచూ పోస్టులు పెడుతున్న గ్రూపులను పోలీసులు గుర్తిస్తున్నారు. పోస్టులు పెట్టే వారిపై నిఘా ఉంచారు. అభ్యంతరకరంగా గానీ అసభ్యకరంగా గానీ పెట్టే ప్రతి పోస్టుపైనా కేసు పెడతామని మేడ్చల్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ స్పష్టం చేశారు. సామాజిక మాధ్యమాల్లో వికృత చేష్టలు చేసే వారికి కౌన్సెలింగ్ చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. మొదట వారికి ఫోన్ ద్వారా కౌన్సెలింగ్ చేస్తామని, తరచూ నిబంధనలు ఉల్లంఘించే వారికి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు.

**ఎక్స్‌తో జాగ్రత్త... :**
కొంత మంది ట్విట్టర్ (ఎక్స్)లో పోస్టులు పెడుతున్నారు. వాటిపై కొంత మంది లైక్‌లు పెడుతున్నారు. కొంత మంది చూస్తున్నారు. ఇలాంటి వారు అప్రమత్తంగా ఉండాలి. జుగుప్సాకరమైన పోస్టులు పెట్టే గ్రూపుల్లో ఉండొద్దని పోలీసులు ఫాలోవర్స్కు సూచిస్తున్నారు. ఎక్స్ పోస్టులపై చిన్న కామెంట్ చేసినా.. కేసు నమోదయ్యే అవకాశం ఉంది. ఒకవేళ కేసు నమోదైతే.. దానిలో ఉండే పాలోవర్స్ను సాక్షులుగా పెట్టే అవకాశం ఉంటుంది. ఇలాంటి వాటిని ఫాలో అవడం కన్నా దాన్ని అన్ ఫాలో చేయడం మేలని అధికారులు చెబుతున్నారు.

**వాట్సాప్ గ్రూప్లపైన నిఘా :**
స్థానిక వాట్సాప్ గ్రూప్లపైన పోలీసులు నిఘా తీవ్రం చేశారు. సామాజిక మాధ్యమాల్లో పోస్టులు చేసే వారిపై నిఘా పెట్టి ఆ వాట్సాప్ గ్రూప్ల అడ్మిన్లు, సభ్యులను గుర్తించి ఆ వాట్సప్ గ్రూపులలో పోస్ట్ చేసే పోస్టులపై, పోస్ట్ చేసిన సభ్యులు జాగ్రత్తగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

### చట్టపరమైన చర్యలు తీసుకుంటాం : ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి



రాష్ట్ర ప్రభుత్వాన్ని బదులాం చేసే వ్యాఖ్యలు చేసినా, విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసినా, ఎలాంటి ఆధారాలు లేకుండా చేసే తప్పుడు ఆరోపణలు చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. ప్రస్తుతం రంజాన్ మాసంలో ఇరు వర్గాల గురించి ఎలాంటి ఆధారాలు లేకుండా సోషల్ మీడియాలో రెచ్చగొట్టేలా తప్పుడు ఆరోపణలు చేసినవారిపై, బెట్టింగ్ ఆడుతున్న బెట్టింగ్ ఆడేలా ప్రచారాలు చేసిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని మేడ్చల్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ బి.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

---

## భారత క్రికెట్ కోచ్ టి.దిలీప్‌కు టెట్రా ఫుట్ బాల్ అకాడమీ సన్మానం



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చి 19): భారత క్రికెట్ జట్టు ప్రస్తుత ఫీల్డింగ్ కోచ్ టి.దిలీప్ ను టెట్రా ఫుట్ బాల్ అకాడమీ క్రీడాకారులు, తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు. బుధవారం తూంకుంట మున్సిపాలిటీ పరిధి పోతాయిపల్లిలోని విరించి ల్యాబ్‌కు విచ్చేసిన కోచ్ దిలీప్ ను టెట్రా ఫుట్ బాల్ అకాడమీ ఆహ్వానం మేరకు ఫుట్ బాల్ గ్రౌండ్ కు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. క్రీడల్లో మెలకువలు నేర్చుకుంటూ ఆసక్తిగా పట్టుదలతో ముందుకు సాగితే లక్ష్యాన్ని చేరుకుంటారని సూచించారు. కార్యక్రమంలో అకాడమీ కోచ్ వినోద్, తూంకుంట మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షుడు పట్నం నర్సింహారెడ్డి, క్రీడాకారుల తల్లిదండ్రులు ఉదయ్, రవి, సింహాచలం, క్రీడాకారులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో పడకేసిన పారిశుధ్యం



దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 19): దోమ మండల కేంద్రంలోని ఒకటవ వార్డులో గత కొన్ని రోజులుగా పారిశుధ్య పనులు చేపట్టక కాలువల్లో మురికి పేరుకొని పోయి చెట్లు మొలుస్తున్న పట్టించుకొనే నాతుడు కరువయ్యాడు. సంభంధిత పంచాయతీ కార్యదర్శికి ఎన్నిసార్లు చెప్పిన ప్రతిఫలం మాత్రం సూన్యం. ఇంతకీ దోమ ప్రత్యేక అధికారి ఉన్నారా లేక లేరా అని కాలనీ వాసులు అంటున్నారు. పారిశుధ్యం సరిగా లేక పిల్లలు, వృద్ధులు అనారోగ్య బారిన పడుతున్నారని ఆవేదన చెందు తున్నారు.

## మజీద్ పూర్ బావర్చి హోటల్ వద్ద ట్రాఫిక్ పరిస్థితుల పరిశీలన

● మేడ్చల్ ఏసీపీ వెంకట్ రెడ్డి
● ట్రాఫిక్ అధికారులతో సమీక్ష

షామీర్‌పేట్, మేజర్ న్యూస్ (మార్చి 20): షామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధి, మజీద్ పూర్ గ్రామంలోని బావర్చి హోటల్ వద్ద ట్రాఫిక్ సమస్యలపై మేడ్చల్ ఏసీపీ వెంకట్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ హనుమాన్ గౌడ్, ఎస్ఐ పరశురాం బుధవారం పరిశీలన చేపట్టారు. స్థానికుల ఫిర్యాదుల మేరకు రాజీవ్ రహదారి, బావర్చి హోటల్ పరిసరాలను ఏసీపీ పరిశీలించారు. హోటల్ ముందు భారీ వాహనాలు నిలిపివేయడం వల్ల గ్రామస్తులు, ముఖ్యంగా మహిళలు, విద్యార్థులు రాకపోకల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు తెలియజేశారు.


**తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు**
ఈ సందర్భంగా ఏసీపీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... హోటల్ ముందు ద్విచక్ర, కార్లు పార్కింగ్ చేయడం ప్రమాదాలకు దారి తీస్తోంది అని పేర్కొన్నారు.
★ హోటల్ యాజమాన్యం టేబుళ్లు, కుర్చీలను, పార్కింగ్ బండలను వెంటనే తొలగించాలని ఆదేశించారు.



★ రాజీవ్ రహదారి పై వాహనాలు నిలుపకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ సీఐ హనుమాన్ గౌడ్, పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ హనుమాన్ గౌడ్, ఎస్సై పరశురాం, పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తుంకి రమేష్, కే. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్‌ల అమలు హర్షనీయం

● సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

బొంరాస్‌పేట్, మార్చి 19 (మేజర్‌న్యూస్): బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ల అమలు కోసం అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలపడం హర్షనీయమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి అన్నారు. బుధవారం బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని భూలక్ష్మమ్మ చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులతో కలిసి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం ఆమోదం తెలపడం చారిత్రాత్మక ఘట్టం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిములుగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ జయక్రిష్ణ, నాయకులు వెంకట్రాములుగౌడ్, రాంచంద్రారెడ్డి, నర్సిములు నాయుడు, అంజిలయ్య, భీమయ్యగౌడ్, పెద్ద హన్మయ్య, మల్లికార్జున్, సంతోష్, రవిగౌడ్, క్రిష్ణ, నర్సిములుయాదవ్, మహిపాల్, కాశప్ప తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం పట్ల నిబద్ధతతో కూడిన ప్రజా బడ్జెట్

● రూ. 3.04.965 కోట్లతో తెలంగాణ ప్రగతి పద్దు
● సహచర ఎమ్మెల్యేలతో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని



తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 19): తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ అభివృద్ధి, సంక్షేమం, పట్ల నిబద్ధతతో కూడిన ప్రజా బడ్జెట్ అని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర బడ్జెట్ పై అసెంబ్లీ మీడియా పైన్ట్ వద్ద బుధవారం నాడు సహచర ఎమ్మెల్యే లతో కలిసి మనోహర్ రెడ్డి మాట్లాడారు అన్నీ రంగాలలో అభివృద్ధి సాధించే దిశగా బడ్జెట్ ఉన్నదని ఇందుకు గాను తాండూరు నియోజకవర్గం ప్రజల తరపున సీఎం రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్ర మార్కు కు ధన్యవాదములు చెప్పారు పాదిపది హేను నెలల్లో దేశంలో ఎవరు చేయని సాహసాన్ని సీఎం చేశారు అని అన్నారు ఎన్నికల. ముందు చెప్పిన విదంగా ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నారు అని అన్నారు. లక్ష్మి దేవి పల్లీ ప్రాజెక్టుకు బడ్జెట్‌లో నిధులు కేటాహించడం సంతోషకారం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అన్నీ పథకాలను అమలు చేయడానికి సీఎం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు అని చెప్పారు.

# నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్య నిర్మూలనకు ఐక్యత ఫౌండేషన్ కృషి

- ఈనెల 25న కల్వకుర్తిలో 50 కంపెనీలతో 5వేల మందికి ఉద్యోగాల కల్పనకు మెగా జాబ్‌మెళా
- ఐక్యతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇకపై ప్రతియేటా మార్చి 25న మెగా జాబ్‌మేళా
- గతంలో రెండు దఫాలుగా నిర్వహించిన జాబ్‌మేళాతో వేలాదిమంది నిరుద్యోగులకు మేలు చేకూరింది
- జాబ్‌మేళాలో ఉద్యోగాలు పొందితే విద్యార్హతలను బట్టి నెలకు రూ.12 వేల నుండి 4.50 లక్షల వరకు వేతనాలు పొందవచ్చు
- నిరుద్యోగ యువత మెగా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి : ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి





మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 19): తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత వెనుకబాటుకు గురైన కల్వకుర్తి నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్య నిర్మూళనకు ఐక్యతా ఫౌండేషన్ కృషిచేస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మన్, తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి తెలిపారు.నియోజక కేంద్రంలో 2023 మే 6న మొదటి దఫాగా నిర్వహించిన జాబ్‌మేళాతో వేలాదిమంది నిరుద్యోగులు ఉద్యోగాలు పొందగా, ఇటీవలే నిర్వహించిన మరో జాబ్‌మేళాతో కేవలం మహిళలే 140 మందికి పైగా వివిధ సంస్థలు, కంపెనీలలో ఉద్యోగాలు పొందినట్లు ఆయన వివరించారు. ఈమేరకు ఈనెల 25న కల్వకుర్తి పట్టణంలోని సికెఆర్ ఫంక్షన్‌హాల్లో నిర్వహించే ఐక్యతా మెగా జాబ్‌మేళాపై బుధవారం మాడ్గుల మండల కేంద్రంలో నిరుద్యోగ యువతకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి హాజరై మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నిరుద్యోగ యువతీ, యువకులకు మెగా జాబ్‌మేళాకు హాజరయ్యే ప్రముఖ కంపెనీలు, వాటిలో ఉద్యోగాలు పొందితే పొందే వేతనాలు, సౌకర్యాలను క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి మాట్లాడుతూ ఈనెల 25న కల్వకుర్తిలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయం పక్కన ఉన్న సికెఆర్ ఫంక్షన్‌హాల్ నందు ఏర్పాటుచేస్తున్న ఈ మెగా జాబ్‌మేళాకు 50 కి పైగా పేరుగాంచిన వివిధ కంపెనీల ప్రతినిధులు హాజరవుతున్నారని, ఈ మెగా జాబ్ మేళా ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా 5వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ మెగా జాబ్ మేళాలో అభ్యర్థుల విద్యార్హతలను బట్టి ఐటి, హాస్పిటలిటి, ఇ-కామర్స్, బ్యాంకింగ్, అకౌంటింగ్, బిపిఓ, హెల్త్, ఫార్మా, మ్యానుఫ్యాక్షరింగ్, సెక్యూరిటి గార్డులు, క్లీనర్స్, చెఫ్స్ తదితర ఉద్యోగాలకు నెలకు 12వేల రూపాయల నుండి మొదలు 4లక్షల 50వేల రూపాయల వరకు వేతనం పొందే అవకాశం ఉన్నట్లు సుంకిరెడ్డి వెల్లడించారు. ఈ అవకాశాన్ని కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల నిరుద్యోగులైన యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో వివిధ గ్రామాల నిరుద్యోగ యువతీ యువకులు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పార్టీ జెండాలను ధ్వంసం చేయడం హేయమైన చర్య : బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నట్‌రాజ్



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (మార్చి 19): ఎన్నికల సమయంలోనే రాజకీయాలు ఉండాలని ఆ తరువాత అందరం అభివృద్ధి కోసం పనిచేయాలే కాని రాజకీయ పార్టీలకు చెందిన జెండా దిమ్మెలను ధ్వంసం చేయడం వంటి పనులు హేయమైన చర్యని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎంఎస్ నట్‌రాజ్ మండిపడ్డారు. బుదవారం షాద్‌నగర్ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ జెండా దిమ్మెను కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసే ప్రయత్నం చేయడాన్ని బీఆర్ఎస్ శ్రేణులు ఖండించాయి. షాద్‌నగర్ పట్టణంలో గతంలో ఏనాడూ లేని విదంగా కొత్త సంస్కృతిని తీసుకువస్తున్నారని, ఇది అంత మంచి పద్దతి కాదని హితవు పలికారు. ఈ విషయమై మాజీ మున్సిపల్ చైర్మెన్ నరేందర్‌తో పాటు బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ప్రజల్లో బీఆర్ ఎస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక కొందరు చేస్తున్న ఇలాంటి పనుల ద్వారా వారు సాదించేది ఏమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మన్నె నారాయణ, లక్ష్మణ్ నాయక్, బచ్చలి నర్సింహ్మా, కానుగు అనంతయ్య, యుగందర్, పిల్లి శేఖర్, చింటూ ప్రతాప్ రెడ్డి, జూపల్లి శంకర్, నంద కిషోర్, యాదగిరి, చెట్ల జంగయ్య, నందిగామ శ్రీనివాస్, గుండు అశోక్, కొండ మల్లేష్, శివ, మంగ శ్రీశైలం, వెంకటే ష్ గుప్తా, సుశాంత్, రాజు, మహమూద్, నరేందర్, ఉమాపతి, తేజ,పవన్ తదితరులు పాల్గొన్నారు

# అయ్యప్ప ఆలయాభివృద్ధిలో అవకాశం దక్కడం పూర్వజన్మ సుకృతం

★నందిగామ అయ్యప్ప ఆలయాభివృద్ధికి రూ.2లక్షల 21వేల విరాళం అందజేసిన ఆలయ అభివృద్ధికమిటి అధ్యక్షులు జిల్లెల బాల్‌రెడ్డి



నందిగామ, మేజర్‌న్యూస్ (మార్చి 19): అయ్యప్ప దేవాలయ అభివృద్ధిలో తనకు అవకాశం దక్కడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు అయ్యప్ప దేవాలయ అభివృద్ధికమిటి అధ్యక్షులు జిల్లెల బాల్‌రెడ్డి అన్నారు. ఆలయాభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములై స్వామివారి అనుగ్రహానికి పాత్రులు కావాలని ఆయన కోరారు. నందిగామ మండల కేంద్రం సమీపంలోని అయ్యప్ప దేవాలయ అభివృద్ధికి బుధవారం ఆలయ అభివృద్ధి కమిటి అధ్యక్షులు జిల్లెల బాల్‌రెడ్డి 2లక్షల 21వేల రూపాయల విరాళం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిమాన్వితమైన అయ్యప్ప స్వామి దేవాలయ పునర్నిర్మాణానికి తన వంతుగా విరాళం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విరాళదాత జిల్లెల బాల్‌రెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పి వైస్ చైర్మన్ ఈట గణేష్, అయ్యప్ప దేవాలయ కమిటీ మాజీ అధ్యక్షులు షాపూర్ చెక్కల ఎల్లయ్య, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు వంకాయల రాంరెడ్డి, జిల్లెల్ల రాంరెడ్డి, దేపల్లె శంకరయ్య గౌడ్, దేపల్లె అశోక్ గౌడ్, బి సుదర్శన్ గౌడ్, బి.లక్ష్మయ్యయాదవ్, పెద్దాపూర్ శేఖర్ రెడ్డి, దేపల్లె కుమార్ గౌడ్, ఎదిరే శ్రీకాంత్ గౌడ్, బి.జంగయ్య గౌడ్, చించేటి కృష్ణ గౌడ్, బి.లింగం గౌడ్, నెహ్రూ బాబు తదితరులు పాల్గొన్నారు.

## బృందావన్ కాలనీలో నూతన వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నిక




బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 19): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 26వ డివిజన్ బృందావన్ కాలనీలో నూతనంగా వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఎన్నికయ్యారు. అధికార ప్రతినిధి టీపీసీసీ మాజీ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి బృందావన్ కాలనీ నూతనంగా ఎన్నికైన సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలో ఉన్న సమస్యలను తెలియజేశారు. సానుకూలంగా స్పందించి కాలనీ సమస్యలు వెంటనే పరిష్కరిస్తానని, నూతనంగా ఎన్నికైన పాలకవర్గానికి అభినందనలు తెలియజేసిన మాజీ మేయర్ చిగురింత పారిజాత కాలనీ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు.

## సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 19): కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ, బీసీ బిల్లుల అసెంబ్లీలో అమోదం,రాజీవ్ యువ వికాస్ వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, కేఎల్‌ఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. బుధవారం కందుకూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు సౌడపు వెంకటేష్ గౌడ్, ఎస్సీ సెల్ చైర్మన్ కత్తుల వెంకటేష్ ఆధ్వర్యంలో నాయకులతో కలిసి సీఎం కేఎల్‌ఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ...తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని, ఎస్సీ రిజర్వేషన్, బీసీ 42 శాతం రిజర్వేషన్‌తో పాటు రాజీవ్ యువవికాస్ పేరుతో 6 వేల కోట్లతో ఐదు లక్షల మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్, సీనియర్ నాయకులు సత్యనారాయణ,మండల కోఆర్డనేటర్ ఎండి అఫ్జల్‌బేగ్, డైరెక్టర్లు యుగేందర్, ప్రశాంత్, కంబాలపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు అజీజ్, నాయకులు డిల్లీ శ్రీధర్ ముదిరాజ్, నర్సింహ, ఎం.యాదగిరి, పి.శేఖర్, కృష్ణ, శ్రీశైలం, బాబు, శేఖర్, గాదే కుమార్, చందు, నవీన్, ఫయాజ్, జగదీష్, ప్రవీణ్, శ్రీనివాస్ గౌడ్, కుమార్, సచిన్, చెన్నయ్య,కృష్ణ కుమార్, అజారుద్దీన్, సురేష్, బాలు,అనిల్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణమాదిగ ఉద్యమం.. ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం



కొందుర్గు, మేజర్ న్యూస్ ( మార్చి 19) : మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పోరాటంతో అసెంబ్లిలో ఎస్సీవర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదించడం పట్ల మండల ఎమ్మార్పిఎస్ అధ్యక్షులు ఆనేగాళ్ళ ఆనంద్ మదిగ ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. బుదవారం కొందుర్గు ముఖ్యకూడలి వద్ద అంబెద్కర్ విగ్రహానికి పూలమాల వేసి మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆనంద్ మాదిగ మాట్లాడుతూ... ఎన్నో ఏళ్ళ నుంచి పోరాటం చేసినందుకు కళ నెరవేరిందని అన్నారు. నాణ్యమైన లక్ష్యం కోసం బలంగా పోరాటం చేస్తే ఏనాటికైనా విజయం సాధిస్తామని అన్నారు. ఎందరో అమరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం అసేంబ్లిలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదం జరిగిందన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం సహకరించిన వివిధ పార్టీల నేతలకు, అన్ని సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలులోకి తీసుకరవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిస్ నాయకులు వివిధ పార్టీల మాదిగలు పాల్గోన్నారు.

# కాంగ్రెస్ పాలనలో చారిత్రక బిల్లులకు అమోదం...

- ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్న రేవంత్ సర్కారు
- రిజర్వేషన్ల వర్గీకరణ కు చట్టబద్దత • కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిశేకం

మేడిపల్లి,మేజర్‌న్యూస్ (మార్చ్ 19):కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హమిలను పూర్తి స్థాయిలో అమలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు. బుధవారం నాడు బోడుప్పల్ అంబేద్కర్ విగ్రహం వద్ద బోడుప్పల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నరసింహ్మా రెడ్డి అధ్వర్యంలో బీసీబిల్లు,ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ లకు చట్టబద్ధత కల్పించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిశేకం చేశారు. ఈ సందర్భంగా వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కారు ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హమిని నెరవేర్చుడానికి కృషి చేస్తుందని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్, చెవేళ్ల డిక్లరేషన్ లో భాగంగా బీసీ బిల్లుకు చట్టబద్దత,ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కు చట్టబద్దత కల్పించడంలో రేవంత్ రెడ్డి సర్కారు పూర్తి స్థాయిలో సఫలం అయ్యిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్



అంబేద్కర్ విగ్రహం వద్ద మాట్లాడుతున్న వజ్రెష్ యాదవ్.

నాయకులు రాపోలు రాములు బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ యాదవ్, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, బోడుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, కొత్త ప్రభాకర్ గౌడ్, విశ్వం గుప్త,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్,మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# విశారదన్ మహారాజ్ 1 లక్ష కిలో మీటర్ల మా భూమి రథయాత్ర విజయవంతం చేద్దాం...

- ధర్మసమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ రవీందర్ మహారాజ్




వాల్‌పోస్టర్ విడుదల చేస్తున్న డిఎస్‌పి నాయకులు.

వికారాబాద్, మేజర్ న్యూస్ ( మార్చ్ 19): ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు విశారదన్ మహారాజ్ చేపట్టబోయే లక్ష కిలోమీటర్లు మా భూమి రథయాత్రను విజయవంతం చేద్దామని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ రవీందర్ మహారాజు తెలిపారు. బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని డిఎస్‌పి పార్టీ ఆధ్వర్యంలో మా భూమి రథయాత్ర వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... బీసీ, ఎస్సీ, ఎస్టి రైట్స్ – రాజ్యాధికార జేఏసీ ఆధ్వర్యంలో ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా. విశారదన్ మహారాజ్ బిసి, ఎస్సీ, ఎస్టీ ల రాజ్యాధికార సాధన కోసం 1 లక్ష కిలో మీటర్ల మా భూమి రథయాత్ర నిర్వహిస్తున్నారని తెలిపారు. తెలంగాణ గడ్డ మీద కోట్ల మంది బిసి, ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం పై యుద్ధానికి మా భూమి రథయాత్ర చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ రథయాత్రను వికారాబాద్ జిల్లా బీసీ, ఎస్సీ ఎస్టీ, ప్రజలు, అగ్రకుల ప్రజాస్వామ్యవాదులు, వివిధ పార్టీలలో పని చేస్తున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ నాయకులు, అంబేద్కర్ వాదులు, అంబేద్కర్ సంఘాలు, వివిధ కుల సంఘాలు పాల్గొనాలని, భాగస్వామ్యం అయి విజయవంతం చేయాలని కోరారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు మా భూమి రథయాత్ర ను విజయవంతం చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కో కన్వీనర్లు వెంకటేష్, మల్లికార్జున్, శ్రీనివాస్ మరియు వివిధ మండల కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా తెలంగాణ రాష్ట్ర బడ్జెట్..

- పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా బడ్జెట్ కేటాయింపు
- మండల కాంగ్రెస్ నాయకులు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 19):అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ కేటాయించడం జరిగిందని డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ..ఎన్నికల హామిలో భాగంగా మూడు దశాబ్దాలుగా పోరాటం చేస్తున్న ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పిస్తూ బిల్లు ఆమోదించి మాట నిలబెట్టుకోవడం కాంగ్రెస్ పార్టీకే చెల్లిందన్నారు. గత ప్రభుత్వం తుంగలో తొక్కిన కార్పొరేషన్ యువతకు స్వయం ఉపాధి కల్పించడమే ఒక దృఢ సంకల్పంతో రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. దేశంలోనే ఇక్కడ చేయలేని విధంగా బిసీలకు రిజర్వేషన్ కల్పించాలని అదేవిధంగా ఎస్సీలకు ఎన్నో సంవత్సరాల నుంచి చేస్తున్న పోరాటానికి ఈరోజు కేవలం కాంగ్రెస్ పార్టీ న్యాయం చేసిందని అదేవిధంగా రాష్ట్రంలో ఎన్నడూ లేనివిధంగా నేడు యువతకు న్యాయం చేయాలని ఒక దృడ సంకల్పంతో యువతకు రాష్ట్రంలో 6000 కోట్లు నిధులు విడదల చేసిన గొప్ప ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని తెలియజేస్తూ ప్రజలకు న్యాయం జరగాలంటే ఎప్పుడైనా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎల్లయ్య, భరత్ కుమార్ రెడ్డి, మండల నాయకులు జోగు వెంకటయ్య గౌడ్, ఆనందం, తుప్పల వెంకటేశం, భాను తదితరులు ఉన్నారు.

# వ్యాపారస్తులు వృత్తి వ్యాపార లైసెన్స్ తీసుకోవాలి

- ఉమ్మడి మండలాల మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్



చౌడాపూర్, మేజర్ న్యూస్ (మార్చి 19): చౌడాపూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో వరి, మొక్కజొన్న, పత్తి, జొన్న, కందులు, వివిధ రకాల విత్తనాలు కొనుగోలు చేసే వ్యాపారస్తులు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వృత్తి వ్యాపార లైసెన్స్‌ను తీసుకోవాలని ఉమ్మడి మండలాల మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు. బుధవారం చౌడాపూర్ మండల పరిధిలోని విత్తనాల వ్యాపారులను సందర్శించి వ్యాపారా వేతలకు నోటీసులు జారీ చేశారు. ఆయన మాట్లాడుతూ...రైతుల దగ్గర విత్తనాలను కొనుగోలు చేసేటప్పుడు రైతుల దగ్గర గిట్టుబాటు ధరలకు కొనుగోలు చేసి రైతులకు ఎలాంటి మోసాలు జరగకుండా చూడాలన్నారు. విత్తనాల కొనుగోలు విషయంలో రైతులకు మోసాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# వక్ఫ్ బోర్డు ఆగడాలు సామాన్యులకు శాపం

- బీజేపీ నేత ఏనుగు సుదర్శన్ రెడ్డి
- బోడుప్పల్‌లో బీజేపీ బహిరంగ సమావేశం
- వక్ఫ్ భూవివాదంపై తీవ్ర విమర్శలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ బోడుప్పల్ మేజర్ న్యూస్ (మార్చి 19): వక్ఫ్ బోర్డును కాంగ్రెస్-బీఆర్ఎస్ పార్టీలు ప్రోత్సహించి, ఓట్ల రాజకీయాలకు వాడుకున్న తీరు సామాన్యులకు శాపంగా మారిందని సుదర్శన్ రెడ్డి విమర్శించారు. బుధవారం మేడ్చల్ నియోజకవర్గం బోడుప్పల్‌లోని అంజయ్య ఎంక్లేవ్‌లో నిర్వహించిన బహిరంగ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మేడ్చల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సెక్యులర్ ముసుగులో అమిత అధికారాలను వక్ఫ్ బోర్డుకు అప్పగించడంతో, అది ఇప్పుడు మధ్యతరగతి ప్రజల జీవితాలను మింగేస్తున్న అనకొండగా మారిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

**బోడుప్పల్ ప్రజలకు భూసమస్య భారం**


బోడుప్పల్ ప్రాంతంలో ఇప్పటికే పదుల సంఖ్యలో కాలనీల భూములు నిషేధిత జాబితాలో ఉన్నా, ప్రభుత్వం మళ్లీ సర్వే నెంబర్ 52లోని భూములను వక్ఫ్ స్థలాలుగా ప్రకటించడాన్ని తీవ్రంగా ఆయన ఖండించారు. ఇది పూర్తిగా దుర్మార్గ నిర్ణయమని, ఇళ్ల స్థలాలను కోల్పోతున్న ప్రజల గుండెకోతను ప్రభుత్వం అర్థం చేసుకోవాలని కోరారు.

**తీవ్ర నిర్లక్ష్యంగా స్థానిక ఎమ్మెల్యేలు**

మేడ్చల్ నియోజకవర్గంలో గతంలో పనిచేసిన ఎమ్మెల్యేలు ఈ సమస్యను పట్టించుకోలేదని, వారి అసమర్థత వల్లే వక్ఫ్ భూ వివాదం ఇంకా పెరిగిందని ఆరోపించారు. ప్రజల హక్కులను కాపాడటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.

**వక్ఫ్ చట్టానికి చెక్ – బీజేపీ స్పష్టమైన హామీ**

వక్ఫ్ బోర్డు అక్రమ ఆగడాలను అడ్డుకునేందుకు త్వరలోనే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేక చర్యలు తీసుకోనున్నారు అని ప్రకటించారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు బీజేపీ రాష్ట్ర నాయకత్వం నుంచి స్థానిక నాయకుల వరకు పూర్తి మద్దతుగా నిలుస్తామని స్పష్టం చేశారు. ప్రజల హక్కులను కాపాడేందుకు మూర్ఖపు వక్ఫ్ చట్టాన్ని రద్దు చేయించేందుకు బీజేపీ గట్టి పోరాటం చేస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ బోడుప్పల్ ఈస్ట్, వెస్ట్ అధ్యక్షులు నీరుడి రవి, ఏర్పుల మహేష్, మాజీ అధ్యక్షుడు గోనే శ్రీనివాస్, కాలనీ అధ్యక్షుడు నాగరాజు, కాలనీ సభ్యులు పాల్గొన్నారు.



# ఎస్సీ వర్గీకరణకు ఆమోదం హర్షనీయం



సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

కొడంగల్, మార్చి 19 (మేజర్ న్యూస్): ఎస్సీ వర్గీకరణకు ప్రభుత్వం అసెంబ్లీ లో ఆమోదం తెలపడం హర్షనీయమని కాంగ్రెస్ మండల ప్రచార కార్యదర్శి ఎస్.సోమశేఖర్, పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ దాము తదితరులు అన్నారు. బుధవారం స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దస్తప్ప, సాయిలు, అశోక్, ప్రకాశ్, శ్రీను, సాయిలు, లక్ష్మప్ప, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి మల్లారెడ్డి దంపతులకు సన్మానం

ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(మార్చి, 19):
49వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి-కల్పన దంపతులను బుధవారం నగరంలోని బోయిన్‌పల్లిలో గల ఆయన నివాసంలో ఘట్‌కేసర్ మండల మాజీ ఎంపిపి-మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డితో పాటు మాజీ కౌన్సిలర్‌లు, నాయకులు కలిసి శాలువా కప్పి, పూలమాలతో సన్మానించి కేక్‌కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సార శ్రీనివాస్‌గౌడ్, డొంకెని బిక్షపతిగౌడ్, మండల బీఆర్ఎస్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శి రమేష్, పన్నాల కొండల్‌రెడ్డి, బీఆర్ఎస్ మాజీ కౌన్సిలర్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కడ్తాల్ మండలంలో ఫుడ్ కమీషన్ చైర్మన్ ఆకస్మిక తనిఖీలు

★ప్రభుత్వ పాఠశాలలు, కెజిబివి, అంగన్‌వాడీ కేంద్రంతో పాటు రేషన్‌షాపులను తనిఖీ చేసిన కమీషన్ చైర్మన్, సభ్యుల బృందం







కడ్తాల్, మేజర్‌న్యూస్ (మార్చి 19): కడ్తాల్ మండలంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి కమీషన్ సభ్యులు గోవర్ధన్ రెడ్డి, ఆనంద్, జ్యోతి జిల్లా ఉన్నతాధికారులు మండల అధికారులతో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా కడ్తాల మండల కేంద్రంలోని అంగన్‌వాడి కేంద్రం, చౌక ధర దుకాణం, కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం, ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల, బాలుర వసతి గృహాన్ని వారు సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని, వంట సరుకుల నాణ్యతను పరిశీలించారు. అనంతరం ఎస్సీ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని, చౌకధర దుకాణాన్ని వారు తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో అంగన్‌వాడీ కేంద్రంలో విద్యార్థినీ విద్యార్థులకు అందిస్తున్న గుడ్డు సైజు చిన్నగా ఉండడంపై సిడిపిఓ, అంగన్‌వాడి కార్యకర్తలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే కాంట్రాక్టర్ పిలిపించి గుడ్డు సైజు పెంచే విధంగా చూడాలని లేనియెడల అతని కాంట్రాక్టు రద్దు చేయాలని జిల్లా కలెక్టర్‌కు సిఫార్సు చేస్తానని శ్రీనివాస్‌రెడ్డి వివరించారు. అక్కడి నుండి కడ్తాల్ సమీపంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను సందర్శించారు. అక్కడి రికార్డులను పరిశీలించారు. అనంతరం వంటశాల గదిని పరిశీలించి అక్కడి ఆహార పదార్థాలను, బియ్యం తదితర వస్తువులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కెజిబివిలో కూడ విద్యార్థినీలకు అందించే గుడ్డు సైజు చిన్నగా ఉండటంపై ఆయన అధికారులను సున్నితంగా మందలించారు. అక్కడి విద్యార్థులతో మాట్లాడి వారికున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వారి సమస్యలను చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. పాఠశాలలో మంచినీటి ఎద్దడి తీవ్రంగా ఉందని వెంటనే మంచినీటి ఎద్దడి తీర్చాలని కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఆయన ఈ విషయమై జిల్లా ఉన్నతాధికారులు, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారాన్ని కృషి చేస్తానన్నారు. కెజిబివి ఆవరణలో ఖాళీగా ఉన్న ప్రదేశంలో సీసీకి సిఫార్సు చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పదో తరగతి చదువుతున్న విద్యార్థుల క్లాస్ రూమ్ లోకి వెళ్లి వారితో ఆహార భద్రత చట్టం గురించి వివరించి వారి వద్ద నుంచి సమాధానాలు రాబట్టారు.. ఈ సందర్భంగా విద్యార్థినీలు పాఠశాలలో రెండు నెలలుగా ఏఎన్ఎం లేక ఆరోగ్యపరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అదే విధంగా పిఈటి, ఫిజిక్స్ టీచర్ లేరని కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థుల ఆరోగ్య విషయంపై ప్రధానోపాధ్యాయుడు శ్రద్ధ వహించాలని రక్తహీనత తక్కువగా ఉన్న పిల్లలను ఎంతమందిని గుర్తించారని వారికి ఏ విధంగా పౌష్టికాహారం అందిస్తున్నారని దానికి సంబంధించిన వివరాల రిజిస్టర్ ఇవ్వాలని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జంగయ్యను ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు గోవర్ధన్ రెడ్డి, ఆనంద్, జ్యోతిలు అడిగారు. దానికి తన వద్ద ఎటువంటి సమాచారం లేదని ప్రధానోపాధ్యాయుడు చెబుతుండగా ఆయనపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఎంఈఓ సత్యనారాయణ ను అడుగగా ఆ సమాచారం వైద్యాధికారుల వద్ద ఉందని చెప్పడంతో వెంటనే డిఎంహెచ్ఓ తో మాట్లాడాలని కమిషన్ చైర్మన్ ఆదేశించారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ అక్కడికి పిలిపించి దీనికి సంబంధించిన సమాచారం ఆహార కమిషన్ చైర్మన్ కార్యాలయానికి పంపించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా గోలి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా ఉన్నతాధికారులు ప్రభుత్వ వసతి గృహాలు, పాఠశాలలు తనిఖీ చేయాలని ఆదేశాలు ఉన్నప్పటికీ ఎవరు తనిఖీ చేయడం లేదని ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని గోలి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. 2013 ఆహార భద్రత చట్ట ప్రకారం ప్రతి ఒక్కరికి ఆహారం అనేది వారి హక్కు అని వారి హక్కును హరించితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట డీఎస్ఓ శ్రీనివాస్ గుప్తా, ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి, డిటిడిఓ రమాదేవి, తహసిల్దార్ ముంతాజ్ బేగం, ఎంపిడిఓ సుజాత, సిడిపిఓ శాంతి రేఖ, ఎంఈఓ సత్యనారాయణ సివిల్ సప్లయీస్ డీటీలు వెంకట భాను ప్రసాద్, వినోద్, డిఎం గోపికృష్ణ, ఏటిడిఓ వెంకటయ్య, కస్తూర్బా గాంధీ స్పెషల్ ఆఫీసర్ అనిత, ఆశ్రమ పాఠశాల వార్డెన్ రాములు, రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంద కృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం




మహేశ్వరం,మేజర్‌న్యూస్(మార్చి 19): ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో నేడు చట్టం చేయడం సందర్భంగా రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలో మండల ఇన్చార్జి బక్కని రవి మాదిగ, ఎర్ర గణేష్ మాదిగ వారి ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం మాదిగ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పిస్తూ టపాకాయలు పేల్చి స్వీట్లు పంచడం జరిగింది. ఈ సందర్భంగా వర్గీకరణ చట్టం అసెంబ్లీలో ఆమోదించబడిన సందర్భంగా సంబరాలు చేసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ మాదిగల మండే గుండె చప్పుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఉమ్మడి రాష్ట్రంలో గడచిన 30 సంవత్సరాలుగా ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్నారని ఇట్టి పోరాటంలో ఎన్నో అవమానాలు ఎన్నో ఆటుపోట్లు ఎన్నో నిర్బంధాలు ఎదుర్కొని గమ్యాన్ని ముద్దాడని అంతేకాకుండా ఈ ఉద్యమంలో అమరులు అయినా మాదిగ అమరవీరులకు ఈ విజయాన్ని అంకితం చేస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా ఒక జాతి ఉద్యమమే కాకుండా ఎస్సీ ఎస్టీ బీసీ అగ్రకుల మైనార్టీ సబ్బండ వర్గాల కోసం నిరంతరం పోరాడుతూనే ఉన్నాడని అందుకు ఉదాహరణ వికలాంగుల పెన్షన్ల పెంపు కోసం రేషన్ బియ్యం కోట పెంపుదల కోసం వృద్ధుల వితంతుల పెన్షన్ల కోసం పోరాటం చేసి విజయాలు సాధించిన చరిత్ర మందకృష్ణ మాదిగకి ఘనత తక్కుతుందని ఆయన తెలిపారు అంతేకాకుండా ఉమ్మడి రాష్ట్రంలో గుండె జబ్బుతో బాధపడుతున్న చిన్నారులందరినీ ఏకం చేసి ఆనాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తో కొట్లాడి ఆపరేషన్లు చేయించడం జరిగిందని దానికి స్ఫూర్తి ఆరోగ్య శ్రీ పథకం అని ఆనాటి ముఖ్యమంత్రి నిండు శాసనసభలో తెలపడం మాదిగ జాతికే గర్వకారణం అని ఇలాంటి ఎన్నో సామాజిక ఉద్యమాలు చేసిన ఘనత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కి దక్కుతుందన్నారు గడిచిన 30 సంవత్సరాల కల నెరవేరిన సందర్భంగా జిల్లాలోని జిల్లా లోని మండల గ్రామాలలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు కార్యకర్తలు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి బానిసంచ కాల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రావుగల్ల బాబు మాదిగ. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గట్టగాళ్ళ ప్రశాంత్ మాదిగ , జిల్లా ఉపాధ్యక్షులు మహేశ్వరం మండల ఇన్చార్జి భక్కని రవి మాదిగ, మహేశ్వరం మండల అధ్యక్షుడు ఎర్ర గణేష్ మాదిగ, మండల అధ్యక్షుడు ఎర్ర కృష్ణ మాదిగ. మండల అధ్యక్షులు ఎర్ర నవీన్ మాదిగ, తొంట జంగన్న మాదిగ,శేఖర్ మాదిగ, నర్సూడ అర్జున్ మాదిగ, అధిరల స్వామి మాదిగ, తిరుమలి యాదయ్య, ఎర్ర శేఖర్, మహేష్ మాదిగ, శివ మాదిగ, నవీన్ మాదిగ, అర్జున్ మాదిగ, భక్కని రాజు మాదిగ , నారాయణ మాదిగ, రాకేష్ మాదిగ, చంద్రయ్య మాదిగ, అనిల్ మాదిగ, నాగరాజు మాదిగ మరియు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికోసం కలసి రండి

## మార్కెట్ కమిటీ డైరక్టర్ కరుణాకర్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మార్చి19): గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికోసం పార్టీలకు అతీతంగా అందరూ కలిసిపోవాలని షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరక్టర్ కరుణాకర్ పిలుపునిచ్చారు. బుదవారం కేశంపేట మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలోని ఎస్సి కాలనీలో ఎమ్మెల్యే నిదులతో మంజూరైన సీసీ రోడ్డు పనులను స్థానిక నాయకులతో కలసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి వంటివి ఎంతో అవసరమన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ఆ గ్రామంలో సౌకర్యాలకు ఎలాంటి లోటూ ఉండకూడదన్నారు. గ్రామాలలో అవసరమైన అంతర్గత సిసి రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజితో పాటు పలు సౌకర్యాల కల్పనకు ఎమ్మెల్యే నిధులు మంజూరు చేయడం పట్ల ఆయన ప్రత్యేక దన్యావాదాలు తెలిపారు. పల్లెలు అభివృద్ధికి ఐకమత్యం ఎంతో అవసరమన్నారు. రాజకీయాలు పక్కన పెట్టి గ్రామాభివృద్ధికి ఒకరికొకరు సహకరించుకోవాలాని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు సుదర్శన్, నాయకులు ఏర్పుల లింగం, లింగం, శ్రీను, యాదయ్య, నర్సింలు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేఎంసీలో పదవ తరగతి పరీక్ష కేంద్రాలను పరిశీలించిన కార్పొరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 19): పదవ తరగతి విద్యార్థులు బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో పరీక్షా కేంద్రాల వద్ద ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నామని కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అన్నారు. బుధవారం ఈ మేరకు ఆయన కార్పోరేషన్ పరిధిలోని జిల్లా పరిషత్ హై స్కూల్, భవానీ మోడల్ స్కూల్, గౌతం మోడల్ స్కూల్, ఎస్ఎంపీ మోడల్ స్కూల్, ఎల్ఎన్ఆర్ కాన్సెప్ట్ స్కూల్‌లలో ఫర్నీచర్లు, కంపౌండ్ వాళ్లు, విద్యుత్, తాగునీరు, సీసీ కెమెరాలు, మరుగుదొడ్లలో సరైన వసతులను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పోరేషన్‌లో పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాట్లను చేపట్టడం జరిగిందన్నారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూస్తున్నామని, ఏవైనా సమస్యలు ఎదురైతే తమ దృష్టికి తేవాలని, పరిష్కరించడం జరుగుతుందన్నారు.

# బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాములుగౌడ్‌కు సన్మానం



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 19): బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన రాములుగౌడ్‌ను చేవెళ్ల బీజేపీ మండల అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, యువనాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డిల ఆధ్వర్యంలో శంకర్‌పల్లిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా బుధవారం కలిశారు. అనంతరం యనకు శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా రాములుగౌడ్ మాట్లాడుతూ.... బీజేపీ బలోపతానికి కృషి చేస్తానని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగిరేలా కార్యకర్తలు, నాయకులు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, వాసుదేవ్‌కన్నా, శంకర్‌పల్లి మున్సిపల్ బీజేపీ ప్రెసిడెంట్ దయాకర్‌రెడ్డి, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, న్యాయవాధి ప్రవీణ్, శ్రీకాంత్‌రెడ్డి, భార్గవరెడ్డి, జయసింహరెడ్డి, రామ్మోహన్, ప్రవీణ్, నరసింహ తదితరులు ఉన్నారు.

# టెన్త్ పరీక్షలు రేపటి నుండి ప్రారంభం

● ఐదు నిమిషాల ఆలస్యానికి అనుమతి

● జిల్లా విద్యాశాఖ అధికారిణి ఐ.విజయకుమారి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 19)ః ఈ ఏడాది పదవ తరగతి పరీక్షలు రేపటి నుండి ప్రారంభంకానున్నాయి. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు జరిగే ఈ పరీక్షలు ప్రతి రోజు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు జరుగుతాయి. విద్యార్థులు 8:30 గంటలకే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి. అయితే 9:30 తర్వాత ఐదు నిమిషాల వరకు ఆలస్యంగా వచ్చిన విద్యార్థులను అనుమతిస్తారు.

**మేడ్చల్ జిల్లాలో 47,322 మంది విద్యార్థులు పరీక్షలు:**

ఈసారి మేడ్చల్ జిల్లాలో 903 పాఠశాలల నుండి 47,322 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఇందుకోసం 230 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటిలో 63 ప్రభుత్వ పాఠశాలల్లో, మిగిలినవి ప్రైవేట్ పాఠశాలల్లో ఉన్నాయి. అదనంగా 9 కొత్త పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు.పరీక్షల నిర్వహణకు 2,769 మంది సిబ్బంది:పరీక్షల నిర్వహణ కోసం 8 రూట్లకు 8 మంది రూట్ ఆఫీసర్లు నియమితులయ్యారు. అలాగే 2,769 మంది సిబ్బంది ఇన్విజిలేటర్లుగా విధులు నిర్వర్తించనున్నారు. పర్యవేక్షణ నిమిత్తం 9 ఫ్లయింగ్ స్క్వాడ్‌లు ఏర్పాటు చేశారు.

**మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లకు నిషేధం:**

పరీక్షా కేంద్రాల్లో మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు అనుమతి లేదు. విద్యార్థులు హాల్ టికెట్, పెన్, పాడ్, పెన్సిల్, స్కేల్ మాత్రమే పరీక్షా హాల్‌లోకి తీసుకెళ్లవచ్చు.

**24 పేజీల ఆన్సర్ షీట్ – కొత్త మార్పు:**



ఈసారి నుండి విద్యార్థులకు 24 పేజీల ఆన్సర్ షీట్ ఇవ్వనున్నారు. ఇంతకు ముందు అదనపు షీట్లు అందించేవారు. అయితే, అదనపు షీట్లు మిస్ అయ్యే అవకాశం ఉన్నందున, ఇప్పుడు బల్క్‌గా 24 పేజీల బుక్‌లెట్ అందిస్తున్నారు. ఫిజికల్ సైన్స్, బయో సైన్స్ పేపర్లకు 12 పేజీల బుక్‌లెట్ మాత్రమే ఇస్తారు. ఈ రెండు పేపర్లు వేర్వేరు రోజుల్లో ఉదయం 9:30 నుంచి 11 గంటల వరకు జరుగుతాయి. కంపోజిట్ మాథ్స్ పేపర్‌కు అదనంగా 15 నిమిషాల సమయం ఇవ్వనున్నారు.

**పరీక్షా కేంద్రాల్లో సైన్ బోర్డులు ఏర్పాటు తప్పనిసరి:**

పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థుల సౌకర్యార్థం సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలి. పరీక్షా కేంద్రం బయట జిల్లా డీ.ఈ.వో, ఎం.ఈ.వో ఫోన్ నంబర్లు, టోల్ ఫ్రీ నెంబర్ 8008003453 ను ప్రదర్శించాలి. పరీక్ష పేపర్‌ను సీసీటీవీ కెమెరాల ముందు ఓపెన్ చేయాలి.

**పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి విద్యార్థులు ఒత్తిడికి లోను కాకూడదు**

పరీక్షల ఏర్పాట్లు పూర్తయినట్లు మేడ్చల్ జిల్లా విద్యా శాఖ అధికారి ఐ. విజయ కుమారి తెలిపారు. విద్యార్థులు ముందుగా తమ పరీక్షా కేంద్రాన్ని సందర్శించి, ట్రాఫిక్ పరిస్థితులు అంచనా వేసుకుని 8:30 గంటల లోపే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి. పేరెంట్స్ తమ పిల్లలు ఒత్తిడికి లోనుకాకుండా చూడాలని సూచించారు. ఎటువంటి సమస్యలు ఎదురైనా టోల్ ఫ్రీ నెంబర్: 8008003453 ద్వారా సంబంధిత అధికారులను సంప్రదించవచ్చు

# కొనసాగుతున్న మాజీ సర్పంచుల హౌస్ అరెస్టులు

దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 19)ః అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నందున మాజీ సర్పంచుల హౌస్ అరెస్టులు కోన సాగుతుండడం వల్ల మాజీ సర్పంచులు ఒకింత అసహనానికి గురవుతున్నారు. పెండింగ్ బిల్లుల కోసం రాష్ట్ర సర్పంచుల ఐకాస పిలుపు మేరకు చలో అసెంబ్లీ వెళ్లాల్సిన మాజీ సర్పంచులు వెళ్లకుండా పోలీసులు సర్పంచులు నిద్ర లేవకముందే వారి ఇళ్ల ముందు దర్శనం ఇస్తున్నారు. జిల్లా పోలీసు అధికారుల ఆదేశాలు ఉన్నాయి ఎక్కడ నిరసనలు ధర్నాల్లో పాల్గొన రాదని ఊరు విడిచి వెళ్ళారాదని పోలీసులు సర్పంచులకు చెపుతున్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలిః మాజీ సర్పంచుల సంఘం నేత రాజిరెడ్డి



మాజీ సర్పంచ్ రాజిరెడ్డిని హౌస్అరెస్టు చేసిన పోలీస్‌లు

గ్రామాల అభివృద్ధి కోసం అప్పులు తెచ్చి పెట్టిన మాజీ సర్పంచులకు ప్రభుత్వం స్పందించి పెండింగ్ బిల్లులు చెల్లించాలి అని మాజీ సర్పంచుల సంగం నేత కె.రాజిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేల కోట్ల రూపాయల గుత్తే దార్ల బిల్లులు చెల్లిస్తున్న ప్రభుత్వం చిన్న పాటి బకాయి లు ఉన్న సర్పంచులకు పెండింగ్ బిల్లులు చెల్లించడం లేదు గుత్తెదార్లు ఒక్కరు వేల వందల కోట్ల రూపాయల బిల్లులకు ఏమైనా కమిషన్ తీస్కొని ఇస్తే వేల మంది మాజీ సర్పంచులకు రావలిసిన బిల్లులకు కూడా సర్పంచుల నుండి కూడా ఎవరైనా ముందుకు వచ్చి పర్శంటెజీలు వసులు చేసి బిల్స్ ఇప్పించాలని సంగం నేతలను రాజిరెడ్డి కోరారు.

# భవన నిర్మాణ కార్మికులు లేబర్ కార్డును తప్పని సరిగా పొందాలి

● అంకిత స్వచ్ఛంధ సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్



కార్డులను అందజేస్తున్న దృశ్యం

దౌల్తాబాద్ మేజర్ న్యూస్.భవన నిర్మాణ రంగంలో పనిచేసే ప్రతి కార్మికుడు బిఓసిడబ్ల్యూ లేబర్ కార్డు పొందాలని అంకిత స్వచ్ఛంద సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్ అన్నారు. చెల్లాపూర్ గ్రామంలో భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పనిచేసే ప్రతి కార్మికుడు బిఓసి డబ్ల్యూ(లేబర్ కార్డు) తీసుకోవాలని సూచించారు. లేబర్ కార్డు వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని అవన్నీ కార్మికుడి యొక్క సంక్షేమం కోసం ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. బిఓసిడ బ్ల్యూ లేబర్ కార్డు కలిగిన కార్మికుడి కుటుంబంలో ఇద్దరు ఆడపిల్లలకు పెళ్ళిళ్లు చేస్తే వివాహక కానుక ద్వారా ఇద్దరు కూతుళ్ళకు కలిపి రూ. 60 వేలు ఒక్క కూతురి పెళ్లికి రూ.30 వేలు చొప్పున ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. అదే విధంగా ఇద్దరు కూతుళ్ళ డెలివరీకి రూ.60 వేలు , మొదటి కూతురు మొదటి మరియు రెండవ డెలివరీకి రూ.30వేలు చొప్పున రూ.60 వేలు, రెండవ కూతురుకు మొదటి మరియు రెండవ డెలివరిలకు రూ.60వేలు ఒక్కొక డెలివరీకి రూ.30వేలు చొప్పున ప్రభుత్వం సహాయం అందజేస్తుఅందని తెలిపారు. అదే విధంగా లేబర్ కార్డు కలిగిన కార్మికుడికి అనారోగ్యం కారణంగా మృతి చెందితే కార్మికుడి కుటుంబానికి (నామినికి) రూ.1లక్ష 30వేలు ప్రమాద భీమా వర్తిస్తుందన్నారు. ఇంటి నుండి పనికి వెళ్తున్న సమయంలో లేదా పని నుండి ఇంటికి వస్తున్న సమయంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందితే కార్మికుడి కుటుంబానికి (నామిని) రూ.6 లక్షల 30వేల ప్రమాద భీమా వర్తిస్తుందన్నారు. ఇవే కాకుండా లేబర్ కార్డు పొందిన వారికి లేబర్ ట్రైనింగ్, కుటుంబీకులకు కుట్టు మిషన్ ట్రైనింగ్ ఇచ్చి కుట్టు మిషన్ కూడా అందిస్తారని పేర్కొన్నారు. ఈ కార్డును భవన నిర్మాణ రంగంలో పనిచేసే ప్రతి కార్మికుడు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ పులిందర్, ఫీల్డ్ కో ఆర్డినేటర్ వెంకటయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీకగా ముస్లిం సోదరులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు

● మాజీ సర్పంచ్ సువర్ణమల్లేష్





చౌడాపూర్, మేజర్ న్యూస్ (మార్చి 19)ః చౌడాపూర్ మండల కేంద్రంలో పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఇఫ్తార్ విందు అన్నదాన కార్యక్రమం విఠలాపూర్ మాజీ సర్పంచ్ సువర్ణ మల్లేష్ ఏర్పాటు చేశారు. ఇఫ్తార్ విందులో పాల్గొని ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి దీక్ష విడిపించారు. సర్వమత సారం ఒక్కటేనని మనసులంతా సోదర భావంతో ఉండాలన్నారు. ఇఫ్తార్ విందు ఇచ్చిన సువర్ణ మల్లేష్ లని ముస్లిం సోదరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపేట మక్తల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీగ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్



పెద్దేముల్, మేజర్‌న్యూస్(మార్చి 19): నారాయణపేట, మక్తల్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీగ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, పెద్దేముల్ మాజీ జడ్పీటీసీ సభ్యుడు ధారాసింగ్‌కు భాద్యతలు అప్పగించారు. బుదవారం హైద్రాబాద్‌లోని గాంధీ భవనంలో కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నాయకులు సమావేశం నిర్వహించి. ఈ సందర్భంగా నారాయణపేట, మక్తల్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధారాసింగ్‌కు పీసీసీ అధ్యక్షులు పార్టీ భాద్యతలు అప్పగించారు. దీంతో నియోజక వర్గ పెద్దేముల్, తాండూరు, బషీరాబాద్, యాలల మండల నాయకులు, కార్యకర్తలు ఆయనకు కృతజ్ఞతలు తెలియచేశారు.పెద్దేముల్ మండలం నుండి నారాయణపేట, మక్తల్ నియోజక వర్గ భాద్యతలు అప్పగించడంతో ఆయనకు అభినందించారు.

# త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలి

● దోమ మండల ఎంపీడీవో గ్యామా





దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 19)ః దోమ మండల ప్రజా పరిషత్ కార్యాలయములో ఎంపీడీఓ గ్యామా ఆధ్వర్యంలో వారంతాపూ సమీక్షా సమావేశము నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశమునందు ఉపాధి హామీ పథకములో భాగంగా వివిధ గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల పురోగతి పై సమీక్షా చేయుచు కూలీలకు 100రోజులు పనులు కల్పించాలని ఉపాధి హామీ సిబ్బందికి ఎంపీడీఓ గ్యామా సమీక్షా చేయుచు స్వచ్ఛ భరత్ మిషన్ క్రింద వ్యక్తి గత మరుగుదొడ్ల మంజూరు ఐన లబ్దిదారులతో అట్టి మరుగు దొడ్ల నిర్మాణాలు పూర్తి చేయించి వాటి చలింపులు చేసే విధంగా తగు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఎండాకాలము లో త్రాగు నీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చెయ్యాలని పంచాయతీ కార్యదర్శులు లకు ఉపాధి హామీ సిబ్బందికి ఆదేశాలు జరిచేయడము జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గ్యామా ఉపాధి హామీ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఖైదీలకు నాణ్యమైన భోజనం, వసతులు అందించాలి

● జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ జడ్జ్ డిబి శీతల్



ఖైదీలకు పెట్టే ఆహారాన్ని పరిశీలిస్తున్న జడ్జ్ డి.బి శీతల్

పరిగి రూరల్ న్యూస్ (మార్చి 19)ః పరిగి పట్టణం కేంద్రంలోని సబ్ జైల్‌ను జడ్జ్ డిబి శీతల్ సందర్శించారు . ఈ సందర్భంగా జైల్లో ఉన్న ఖైదీల గదులను వంట గదిని పరిశీలించి ఖైదీలకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. అదేవిధంగా నిరుపేద ఖైదీలకు ఉచిత బెయిల్ మంజూరు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివెన్స్ న్యాయవాదులు, వెంకటేష్, శ్రీనివాస్, గౌస్ బాషా, మోహన్ పరిగి సబ్ జైల్ సూపర్డెంట్ రాజ్ కుమార్, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# దత్తత తీసుకున్నారు.. గాలికొదిలేశారు

- ప్రోసీడింగ్‌లు తెస్తే పనులెందుకు చేయలేదు
- బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ ఫైర్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

కొత్తూరు, మేజర్‌న్యూస్ (మార్చి 19): పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో కొత్తూరు మున్సిపాలిటీలో గాని, మండలంలో గాని గత పాలకులు చేసింది ఏమీ లేదని, అనవసంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై నోరు పారేసుకోవడం చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని కాంగ్రెస్ పార్టీ కొత్తూరు మున్సిపల్ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్ అన్నారు. బుదవారం కొత్తూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ బీఆర్ఎస్ హయాంలో కొత్తూరును దత్తత తీసుకుని ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. గతంలో మంజూరయిన పనులను చేయడానికి చేతగాక చేతులెత్తేసిన బీఆర్ఎస్ నాయకులు నేడు మాట్లాడటం సిగ్గుచేటన్నారు. బీఆర్ఎస్ పాలనలో ప్రోసీడింగ్‌లు ఇచ్చినా పనులు చేయకుండా ఏళ్ల తరబడి కాలయాపన చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత రివైజ్డ్ ప్రోసిడింగ్‌లు తెచ్చి వేగవంతంగా పనులు చేపడితే ఓర్వలేక ఆరోపనలు చేయడం బీఆర్ఎస్ నాయకులకే చెందిందన్నారు. మిషన్ భగీరథ కోసం మంచిగా ఉన్న సిసి రోడ్లును తవ్వి వాటిని సరిచేయలేని దుస్థితి గత బిఆర్ఎస్ నాయకులకే చెందిందన్నారు. కొత్తూరు విషయంలో బీఆర్ఎస్ రాజకీయం చేసిందే గాని అభివృద్ది చేసింది ఏమీ లేదన్నారు. కుల రాజకీయాలను ప్రోత్సహిస్తూ స్వార్ధంతో పనిచేస్తు ఏళ్ల తరబడి కొత్తూరు మండల, మున్సిపల్ ప్రజలను ఇబ్బంది పెట్టిన బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతుంటే ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను విమర్శించే ముందు కొంతమంది బీఆర్ఎస్ నాయకులు వారికి రాజకీయ బిక్ష పెట్టింది ఎవరో గుర్తుకు చేసుకోవాలన్నారు. కొత్తూరు రైల్వే స్టేషన్ నుండి కుమ్మరి గూడ రోడ్డును 80 ఫీట్ల వెడల్పు అనుమతి తెచ్చామని చెబుతున్న బీఆర్ఎస్ నేతలు 18 ఫీట్ల సిసి రోడ్డును ఎందుకు వేయాల్సి వచ్చిందో సమాదానం చెప్పాలన్నారు. పలు మార్లు కుమ్మరి గూడ రోడ్డు వేయాలని మాజీ ఎమ్మెల్యేను వేడుకున్నా కనీసం స్పందించలేదనే విషయాన్ని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో పని చేసిన పెండింగ్ బిల్లులను కాంగ్రెస్ అధికారంలోనికి వచ్చిన తరువాత చెల్లించిందని, బీఆర్ఎస్ హయాంలో కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకుండా చుక్కలు చూపించారన్నారు. ఇందులో బాగంగానే కూరగాయల మార్కెట్ ప్రోసిడింగ్ చూసి పనులు చేపడితే రు.50 లక్షల బిల్లులు పెండిగ్‌లో ఉన్నాయని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు వీరమోరి దేవేందర్, కర్రోళ్ల సురేందర్, పాశం కృష్ణ, జెనిగె జగన్, కమ్మరి జనార్ధనా చారి,సత్తయ్య, ఇందూరి శ్రీనివాస్,చిలకమర్రి నర్సింహ్మా, విజయ్ పాల్‌రెడ్డి, నవీన్ చారి, రాజశేఖర్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్,శివకుమార్ గౌడ్, జగన్ గౌడ్, అంజి నాయక్, తుప్పర బాల్‌రాజ్, రామకృష్ణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ డాక్టర్ గుట్టురట్టు

- జగద్గిరిగుట్టలో హాసిని క్లినిక్ సీజ్
- అనధికార వైద్య సేవలు అందించడం తీవ్ర నేరం
- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ సీ. ఉమా గౌరీ



క్లీనిక్‌ను సీజ్ చేస్తున్న దృశ్యం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 19): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జగద్గిరిగుట్టలో నకిలీ డాక్టర్ కలకలం రేపాడు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో హాసిని ఫస్ట్ ఎయిడ్ క్లినిక్‌పై ఆకస్మిక తనిఖీ నిర్వహించగా, అనధికార వైద్య సేవలు అందిస్తున్నట్లు బయటపడింది.క్లినిక్ నిర్వాహకుడు శివనాగుల శ్రీనివాస్ అనుమతిలేని వైద్య పరికరాలు, యాంటీబయాటిక్స్, సర్జికల్ పరికరాలు, బ్లడ్ సాంపిల్ కలెక్షన్ వెక్యుటైనర్స్ తదితర సామగ్రిని వినియోగిస్తున్నట్లు గుర్తించారు. అంతేకాదు, ఫార్మ్-డి అర్హత కలిగిన ప్రతీక్ అనే వ్యక్తి నకిలీ జనరల్ ఫిజీషియన్‌గా మారి రోగులకు చికిత్సలు అందిస్తున్నట్లు వెల్లడైంది.ఈ అక్రమ కార్యకలాపాల నేపథ్యంలో వైద్య ఆరోగ్యశాఖ క్లినిక్‌ను సీజ్ చేసి నిర్వాహకులకు నోటీసులు జారీ చేసింది. అనధికారంగా వైద్య సేవలు అందించడం తీవ్ర నేరం. ఇలాంటి అక్రమ క్లినిక్స్‌పై కఠిన చర్యలు తప్పవు అని డా. సీ. ఉమా గౌరి హెచ్చరించారు.ఈ తనిఖీలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. సీ. ఉమా గౌరి, డా. వినోద్ (ఉప ప్రోగ్రాం అధికారి, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం), డిపిఎంఓ జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.



నోటీసులు అందజేస్తున్న దృశ్యం.

# ప్రతి రోజు ప్రజా సమస్యలపై బిఆర్ఎస్ పార్టీ ప్రజాభిప్రాయ సేకరణ...



మణికొండ మేజర్ న్యూస్ (మార్చి 19): ప్రతి రోజు ప్రజా సమస్యలపై బిఆర్ఎస్ పార్టీ ప్రజాభిప్రాయ సేకరణ చేపడుతుందని సీతారాం దూళిపాళ అన్నారు. బుధవారం మణికొండ మున్సిపల్‌లోని గుడ్‌మార్నింగ్ మణికొండ కార్యక్రమంలో భాగంగా పుప్పాలగూడ పరిధిలోని బిఆర్‌సి ప్రాంతంలో ఉన్న సాయిచంద్రకాలనీ లో స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్‌లోని ప్రజానికం హైటెక్‌సిటి, గచ్చి బౌలి, నానాక్‌రాంగూడా రాకపోకలకు సాయిచంద్రకాలనీలో ఉన్న రెండు రోడ్లను ఉపయోగిస్తున్న కారణంగా తీవ్ర ట్రాఫిక్ సమస్య నెలకొని ఉందని, రోడ్ ఫెసింగ్‌లో ఉన్న ఇండ్ల నుండి ప్రజలు బయటకు రావాలంటే ట్రాఫిక్ కారణంగా బయపడుతున్నారని కావున ట్రాఫిక్ రద్దిని స్పిడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలని కొరారు. పుప్పాలగూడా ధొబి ఘూట్ శిలాఫలకాన్ని పరిశీలిస్తే, అభివృద్ధి కోసం రెండు కొట్ల బడ్జెట్ కేటాయించినట్లు తెలుస్తుంది కాని అభివృద్ధి పరంగా చూస్తే రెండు కోట్లకు తగ్గట్టుగా కనిపించడం లేదు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ, కుంభగళ్ల ధన్‌రాజ్, గుట్టమీది నరేందర్, గోర్కుంటి విఠల్, సంఘం శ్రీకాంత్, దిలిప్, యాలల కిరణ్, భాను చందర్, సుమనళిని, రమణ మూర్తి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు.

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చ్ 19) బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదమం , రాజీవ్ యువ వికాస్ ద్వారా నిరుద్యోగులకు ఉపాధి కల్పించే పథకాన్ని ప్రకటించడాన్ని స్వాగతిస్తూ బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆమనగల్లు పట్టణంలోనే రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేసేది కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు. వారి సంక్షేమాన్ని ఆకాంక్షించి రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మకమైన బిల్లుల ఆమోదం, పథకాల అమలకు రూపకల్పన చేస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమని వారు వివరించారు. కార్యక్రమాలలో పీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్, నాయకులు దళపతి గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, ధనుంజయ, రవికాంత్ గౌడ్, వస్పుల శ్రీశైలం, కాలే మల్లయ్య, ఖాదర్, మైసయ్య, రాఘవేందర్, ఆరిఫ్, ఖలీల్, పర్వతాలు, అలీమ్, మహేష్ గౌడ్, కుమార్, నాజర్, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకునే విధంగా వారిలో అవగాహన కల్పించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్





సమావేశంలో పాల్గొన్న రాజకీయ నాయకులు.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మార్చి 19):18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకునే విధంగా వారిలో అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు.బుధవారం కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ తన ఛాంబర్ లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్లుగా నమోదు, మార్పులు చేర్పులు, బూతు స్థాయి ఏజెంట్ల నియామకం, ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థుల ఖర్చుల సమర్పన తదితర అంశాలపై అదనపు కలెక్టర్లు కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ... యువతలో ఓటు ప్రాముఖ్యతను కలిగి ఉండేవిధంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఫారం 6 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఓటరుగా నమోదు చేసుకోవడం నిరంతర ప్రక్రియ అని తెలిపారు. మీసేవ, ఆన్ లైన్ , హెల్ప్ లైన్, మొబైల్ ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఫారం 7 ద్వారా మార్పులు చేర్పులు చేసుకోవచ్చని అదేవిధంగా ఫారం 8 ద్వారా ఓటరు బదిలీ, పోలింగ్ కేంద్రం బదిలీ, కుటుంబ సభ్యులు ఒకే పోలింగ్ కేంద్రానికి మార్చుకోవడం, ఓటరు ఐడీలో మార్పులు చేసుకోవచ్చని ఆయన తెలిపారు.బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం వారం రోజుల్లోగా చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు అదనపు కలెక్టర్ సూచించారు. జాబితాలను పోలింగ్ కేంద్రం వారిగా బిఎల్ఏ ల మొబైల్ నంబర్ తో సహా తహసిల్దార్లకు లేదా ఎన్నికల రిటర్నింగ్ అధికారికి జిల్లా పార్టీల అధ్యక్షుల సంతకాలతో సమర్పించాలని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నైమత్ అలీ, డిప్యూటీ తహసిల్దార్ ఉష్యా నాయక్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎండిన పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారి పరిమళ


సూర్య
19 Mar 2025 - Page 1
ఎండుతున్న పంటలు..
మండుతున్న గుండెలు...

చౌడాపూర్, మేజర్ న్యూస్ (మార్చి 19): సాగు నీరందక ఎండిపోతున్న పంటలపై బుధవారం నేటి దినపత్రిక సూర్య పత్రికలో వెలువడిన కథనానికి అధికారులు స్పందించి చౌడాపూర్ మండల పరిధిలోని ఎండిపోయిన వరి వ్యవసాయ పొలాలను వ్యవసాయ అధికారులు బుధవారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. మండల కేంద్రంలో ఎండిన పంటలను వ్యవసాయ అధికారి పరిమళ, వ్యవసాయ విస్తరణ అధికారి విశ్వనాథ్ రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పొలాలకు నీరందక ఎండిపోయినది వాస్తవమేనని, భూగర్భజలాలు అడుగంటి పోవడంతో బోర్లలో నీరు రాక పంటలు ఎండిపోయాయన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.



పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి పరిమళ

# బీసీ మహిళలకు చట్ట సభల్లో యాభై శాతం సబ్ కొటా ఇవ్వాలి

- ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి
- జాతీయ స్థాయిలో కుల గణన చేపట్టాలి
- జాతీయ బీసీ సంఘం నేత రాజ్ కుమార్ వెల్లడి
- తాండూరులో ధూమ్ ధామ్‌గా సాగిన ర్యాలీ




అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన చేస్తున్న దృశ్యం

తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 19)ః పార్లమెంట్లో ఆమోదం పొందిన మహిళా బిల్లులో జనాభా ప్రకారం బీసీ మహిళలకు సబ్ కోట ఇవ్వాలని జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం ఉదయం తాండూరు పట్టణంలో బిసి మహిళా సంఘం అధ్యక్షురాలు అనిత కార్యదర్శి మంజుల ఆధ్వర్యంలో గత రెండు రోజుల నుండి ఢిల్లీలో బీసీ మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాలు సెమినర్లకు మద్దతుగా తాండూరు పట్టణంలో బుధవారం ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ కూడలి వద్ద వారికి సంఘీభావంగా మద్దతు తెలుపుతూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ చట్టసభల్లో మహిళలకు కేటాయించిన 33% రిజర్వేషన్లలో బీసీ మహిళలకు 50 శాతం సబ్కోట కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ మహిళా సబ్ కోటకు రాజ్యాంగబద్ధంగా రక్షణ కల్పించాలని కాలయాపన చేయకుండా బీసీ మహిళలకు సబ్ కోట కోసం వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టాలని రాజ్ కుమార్ కోరారు. బీసీలు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని చట్టంతోనే బీసీలకు మహిళలకు న్యాయం దక్కుతుందన్నారు. రాజకీయ రిజర్వేషన్లతో పాటు విద్య ఉద్యోగ రంగాల్లో కూడా బీసీ మహిళలకు 50% రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలని జాతీయస్థాయిలో కుల గణన చేపట్టాలని కేంద్రంలో బీసీల అభివృద్ధికి ఓబీసీల ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని రాజ్ కుమార్ డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ నాయకులు సయ్యద్ సుకుర్,మహిళా సంఘం నాయకురాలు, ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి,కార్యదర్శి జగదీశ్వరి,బషీరాబాద్ మండల అధ్యక్షురాలు వీరమని, యాలాల మండల బీసీ సంఘం అధ్యక్షులు లక్ష్మణ చారి, బీసీ సోషల్ మీడియా ఇంచార్జ్ బసవరాజ్ నాయి బ్రాహ్మణ అధ్యక్షులు పరమేష్,కుమ్మరి సంఘం అధ్యక్షులు పాండు, ఆరెకటిక యువ నాయకులు సురేష్ ముదిరాజ్ యువజన సంఘం నాయకులు రాము ముదిరాజ్, బహుజన యువ నాయకులు శివకుమార్,జుంటుపల్లి వెంకట్ గిరిజాపురం రమేష్, శ్రీధర్, యాసర్ బీసీ నాయకులు మంతటి రాజు, బాబా గౌడ్, మోచి రాజు,అవేష్ ,రజక,నరసింహ, శ్రీనివాస్, నవీన్ మహిళా సంఘం ప్రతినిధులు శోభ జ్యోతి, నర్సమ్మ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# సంస్కృతి టౌన్‌షిప్‌ను గేటెడ్ కమ్యూనిటీగా మారుస్తాం

- కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి వజ్రేష్ యాదవ్



ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ పాయింట్ ప్రారంభిస్తున్న తోటకూర వజ్రేష్ యాదవ్.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మార్చి 19) : హౌసింగ్ బోర్డు ఏర్పాటు చేసిన సంస్కృతి టౌన్‌షిప్‌లో ప్రజలు ప్రశాంత వాతావరణంలో నివసిస్తున్నారని, దీనికి ఎవరూ భంగం కలిగించవద్దని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ సూచించారు. బుధవారం పోచారం మున్సిపాలిటీ పరిధిలోని సంస్కృతి టౌన్‌షిప్‌లో ఏర్పాటు చేసిన ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ పాయింట్, ఎమర్జెన్సీ మెడికల్ కేర్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ...గేటెడ్ కమ్యూనిటీకి కావాల్సిన అన్ని అర్హతలు సంస్కృతి టౌన్‌షిప్‌కు ఉన్నాయన్నారు. కాంగ్రెస్ హయాంలో టౌన్‌షిప్‌కు గేటెడ్ కమ్యూనిటీ హోదా కల్పిస్తామని చెప్పారు. అసోసియేషన్ అధ్యక్ష పదవిపై ఏర్పడిన ప్రతిష్టంభనను ఇరు వర్గాలతో చర్చించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, వేముల మహేష్ గౌడ్, సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, బాలగోని వెంకటేశ్ గౌడ్, బద్దం శ్రీనివాస్ రెడ్డి, బద్దం వెంకట్ రెడ్డి, శ్రీగిరి వెంకట మాధవరెడ్డి, మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి, పోచారం సీఐ రాజు, అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, కార్యదర్శి ఇందిర ప్రియదర్శిని, సభ్యులు రోహిత్, దీపక్ తదితరులు పాల్గొన్నారు.



# మండలంలోని ప్రతి గ్రామంలో రోడ్ల సౌకర్యం ఉండేందుకుగాను అధిక నిధులు

- మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (మార్చి 19)ః మోమినిపేట మండలం పరిధిలోని ప్రతి గ్రామంలో రోడ్డు సౌకర్యం ఉండేందుకుగాను స్పీకర్ ప్రసాద్ మండలానికి అత్యధిక నిధులు మంజూరు చేయడం జరిగిందని మరుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వైమహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని దుర్గం చెరువు గ్రామంలో 30 లక్షల ఎన్‌ఆర్‌ఈజీఎస్ వర్క్ 10 లక్షల సబ్ ప్లాన్ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. అలాగే మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 15 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వాలు చేయని విధంగా గ్రామ గ్రామాన రోడ్డు వేయడానికి అత్యధిక నిధులు కేటాయించడం జరుగుతుందని అలాగే ప్రతి బాధితునికి చెక్కులను పంపిణీ చేయడం నిజంగా మా అదృష్టం అన్నారు. రాజకీయాలకతీతంగా గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేసే తమ తమ గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని ఆయన నాయకులకు కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సుభాష్ గౌడ్ జిల్లా కార్యదర్శులు మానేయ వెంకటయ్య సీనియర్ నాయకులు సురేందర్ చంద్రయ్య. గిరి సింగ్ శ్రీనివాస్ గౌడ్ బంటు వెంకటేశం కృష్ణ విజయ్ కుమార్ బాల్ రెడ్డి జనార్దన్ రెడ్డి లబ్ధిదారులు ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నారాయణ పేట్, మక్తల్, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిగా

# ధార సింగ్ నియామకం

- ప్రకటించిన పిసిసి అధ్యక్షులు



తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 19)ః కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఉన్న వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం పెద్దేముల్ కు చెందిన ధార సింగ్ కు నారాయణ పేట్, మక్తల్, నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పెద్దలు నియమించారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో బుధవారం నాడు ఈ విషయాన్ని వెల్లడించారు గాంధీ భవన్‌లో జరిగిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు ప్రకటించారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న ధార సింగ్ ఎన్నో పార్టీ పదవులతో పాటు పెద్దేముల్ మండలం ఎంపీపీగా. జడ్పీటీసీగా కూడా గతంలో పనిచేశారు. ఈ సందర్భంగా దార సింగ్ బుధవారం నాడు సాయంత్రం సూర్య విలేకరితో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి, రాష్ట్ర అధ్యక్షునికి, పార్టీ పెద్దలకు ధన్యవాదములు చెప్పారు. తమ పై ఎంతో నమ్మకం పెట్టి నారాయణ పేట్, మక్తల్,కు ఇంచార్జిగా నియామకం చేయడం సంతోషం అని, పార్టీ పెద్దల ఆదేశాలమేరకు పార్టీ అభివృద్ధి కోసం మరింత కష్ట పడి పని చేస్తా అని ధార సింగ్ చెప్పారు.

# బడ్జెట్ అంతా తప్పుల తడక

- బీఆర్ఎస్‌పార్టీ వికారాబాద్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పడిగళ్ల అశోక్



వికారాబాద్, మేజర్‌న్యూస్ (మార్చి 19)ః అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను గాలికి వదిలేశారని బీఆర్ఎస్‌పార్టీ వికారాబాద్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పడిగళ్ల అశోక్ తెలిపారు. నిన్న ప్రవేశపెట్టిన బడ్జెట్లో 6 గ్యారంటీ లు వందరోజుల హామీల ఊసే లేదన్నారు. పాత దళిత బంధు డబ్బులకు ఈ బడ్జెట్ లో ప్రస్తావన లేదని, ఆటో డ్రైవర్ల సంక్షేమం కు నిధులు కేటాయిస్తామని గతంలో చెప్పి ఇప్పుడు బడ్జెట్లో వుసే లేదని తెలిపారు. మహిళలకు 2500 గురించి ఎక్కడ ప్రస్తావన లేదని గతబీఆర్ఎస్ ప్రభుత్వం చేనేత కార్మికుల కోసం 12 వందల కోట్లు కేటాయిస్తే ఈ బడ్జెట్లో కేవలం 300 కోట్లు మాత్రమే కేటాయించడం విడ్డూరంగా ఉందన్నారు. కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం మాట కూడా ఈ బడ్జెట్ లో లేకపోవడం బాధాకరం అన్నారు. వ్యవసాయ రంగాన్ని గాలికి వదిలేశారని కామరెడ్డి బీసీ డిక్లరేషన్ లో బీసీ సబ్ ఏర్పాటు చేసి 20,000 కోట్లు కేటాయిస్తామని చెప్పి 1000 కోట్లు కేటాయించి చేతులు దులుపుకున్నారన్నా రు. గత తొమ్మిదేళ్లలో కెసిఆర్ చేసిన అప్పు కేవలం నాలుగు లక్షల 17 వేల కోట్లు అయితే సీఎం రేవంత్ రెడ్డి 15 నెలల్లో 1,60,000 కోట్లు అప్పులు చేయడం సిగ్గుచేటు అన్నారు. వికారాబాద్ అనంతగిరి అభివృద్ధి గురించి మాట మాట్లాడని బడ్జెట్ గతంలో ఈ కో టూరిజం చేస్తామని మాటలు ఇచ్చారు నిధులు కేటాయించకపోవడం దుర్మార్గం అని అన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగిపై దాడి సరైంది కాదు

- ఖండించిన (టీ.ఎంహెచ్పిఎస్.) మండల ముస్లిం మైనార్టీ



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (మార్చి 19)ః నిర్మల్ జిల్లాలోని భైంసాలో తహశీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న అబ్దుల్ హకిల్ అనే ప్రభుత్వ ఉద్యోగిపైన కొందరు దుండగులు హకిల్ పై దాడి చేయడం సరైంది కాదని కాబట్టి తక్షణమే ప్రభుత్వం స్పందించి దాడి చేసిన దుండగులను శిక్షించాలని ఈసందర్భంగా తెలంగాణ రాష్ట్ర మైనార్టీ హక్కుల పోరాట సమితి దౌల్తాబాద్ మండల కన్వీనర్ ఎస్.డీ.అయూబ్ అన్నారు. బుధవారం నాడు విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తు అధికారులు ఇచ్చిన దస్తావేజులను తీసుకెళుతున్న క్రమంలో దుండగులు జూనియర్ అసిస్టెంట్ అబ్దుల్ హకిల్ ను వెంబడించి దాడి చేయడం ఎంతవరకు సమంజసం కాదన్నారు. దాడికి పాల్పడిన వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మైనార్టీ నాయకులు డాక్టర్ రఫిక్,తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 19): అసెంబ్లీలో వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టడం అభినందనీయమని కాంగ్రెస్ నాయకులు ఆర్.నర్సింహ్మా మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పెద్దపులి కృష్ణ మాదిగ, జిల్లా సీనియర్ నాయకుడు ఆర్.నరేందర్‌లు అన్నారు. గండిపేట్ మండల పరిధిలోని నార్సింగి మున్సిపాలిటీ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి గండిపేట్ మండల ఇంచార్జ్ పుట్లగారి గణేష్ మాదిగ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ విజయం 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం చేసిన మందకృష్ణ మాదిగ విజయమన్నారు. మందకృష్ణ పిలుపు మేరకు 20 ఏళ్లుగా వెంట నిలబడ్డ కార్యకర్తల విజయం అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో రైకాన్ మాదిగ, రైకాన్ మాదిగ, ఎర్రోళ్ల రాజమాదిగ, ఎర్రోళ్ల వేణు మాదిగ, మంచిరేవుల గ్రామ అధ్యక్షులు రజినీకాంత్ మాదిగ, ఖానాపూర్ అధ్యక్షులు పెద్దపులి శంకర్ మాదిగ, బలరాం మాదిగ, యాదవరావు మాదిగ, మల్లేష్ మాదిగ, భిక్షపతి మాదిగ, గోపాల్ మాదిగ, రంజిత్ మాదిగ, శేఖర్ మాదిగ, లింగాల దేవదాసు మాదిగ, రాకేష్ మాదిగ, నరేష్ మాదిగ, వెంకటేష్ మాదిగ, క్రాంతి మాదిగ, బీ.నరేంద్ర మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుగా కట్టె కొమ్ముల జగన్ రెడ్డి

## ప్రధాన కార్యదర్శిగా హేమంత్ గౌడ్




మహేశ్వరం, మేజర్ న్యూస్ (మార్చి 19): జర్నలిస్టు సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని మహేశ్వరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా మహేశ్వరం గ్రామానికి చెందిన జగన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా తుక్కుగూడ మున్సిపాలిటీ చెందిన హేమంత్ గౌడ్ అన్నారు. బుధవారం మండలంలో జర్నలిస్టులు అందరూ కలిసి మహేశ్వరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా కట్టెకొమ్ముల జగన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా హేమంత్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహేశ్వరం సీనియర్ జర్నలిస్టులు దోమ యాదగిరి రెడ్డి ,ఒత్తుల రఘుపతి,ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా యాదగిరి రెడ్డి ,రఘుపతి మహేశ్వరం జర్నలిస్టులు అందరికీ పలు సూచనలు చేశారు. సీనియర్ జర్నలిస్టుల సలహా తీసుకుంటూ విలువలతో కూడిన జర్నలిజానికి కృషి చేయాలని అన్నారు. త్వరలో మహేశ్వరం ప్రెస్ క్లబ్ పూర్తి కమిటీని ఏర్పాటు చేస్తామని తెలిపారు. జగన్ రెడ్డి, హేమంత్ మాట్లాడుతూ మహేశ్వరం జర్నలిజం సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి తమ కృషి నిరంతరం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర జ్యోతి వేముల కృష్ణ, సాక్షి రాజ్ కుమార్, మన తెలంగాణ మూడావత్ కబీర్, సూర్య పాల జనార్ధన్, ప్రజా తంత్ర గాజుల నర్సింహా రావు ,ప్రజా కలం తడక నర్సింహా, టి న్యూస్ శ్రీను, హెచ్ఎంటీవీ సాయి ,సామాజిక తెలంగాణ బంటు వెంకటేష్ , క్రైమ్ మిర్రర్ వెంకటేష్,దిశ ప్రశాంత్,సాక్షి అబిలాష్, భాస్కర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.




# హామీలు మరిచారు - అంకెలు చూపారు

★తెలంగాణ బడ్జెట్‌పై రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీనర్సింహ్మా రెడ్డి విసుర్లు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మార్చి 19): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన అనంతరం ప్రవేశపెట్టిన రెండవ బడ్జెట్ అంకెల గారడి అని రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహ్మారెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలకు, అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు ఏమాత్రం పొంతన లేదని, హామీలు విస్మరించి అంకెలు మాత్రమే చూపినట్లు ఆయన అభివర్ణించారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌పై బుధవారం లక్ష్మినర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ 2024 - 2025 సంవత్సరంలో ప్రకటించిన బడ్జెట్ ను ఎంతవరకు వినియోగించారో పరిశీలన చేసుకోవాలని సూచించారు. 2025 - 2026 సంవత్సర వార్షిక బడ్జెట్ పేద ప్రజల కష్టాలు తీర్చే బడ్జెట్ కాదని, అంకెల గారడి మాత్రమే అని పేర్కొన్నారు. ఆరు (6) గ్యారంటీలతోపాటు, ఎన్నికల హామీలకు అసెంబ్లీ సాక్షిగా మంగళం పాడుతూ,అన్ని వర్గాలను మోసం చేసిన బడ్జెట్ అని ఆయన విమర్శించారు. మహిళలు, వృద్ధులకు, రైతులకు ఇచ్చిన హామీల పైన బడ్జెట్‌లో ప్రస్తావించలేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద ప్రజల కష్టాలు తీర్చే బడ్జెట్ కాదని ఇది ముమ్మాటికీ పేదల పొట్టకొట్టే బడ్జెట్ అన్నారు. ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను అమలుచేసే వరకు బిఆర్ఎస్ ప్రజల పక్షాన నిలిచి ఈ ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని లక్ష్మినర్సింహ్మారెడ్డి ఉద్ఘాటించారు.

# ఎమ్మార్పీఎస్ నాయకుల విజయోత్సవ ర్యాలీ

-30 ఏళ్ల కల సహకారం చేసిన ప్రభుత్వానికి ధన్యవాదాలు


- ఈ విజయం ఎమ్మార్పీఎస్ అమరయోధులకు అంకితం

- ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి శంకర్రావు మాదిగ

మొయినాబాద్ మేజర్ న్యూస్ (మార్చి 19)..... గత 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ కొరకు అమరులైన ఎమ్మార్పీఎస్ యోధులకు ఈ విజయ అంకితం అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి శంకర్రావు మాదిగ అన్నారు

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం పొందిన సందర్భంగా బుధవారం మండల కూలీలలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొండి గారి మహేందర్ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా శంకర్రావు మాదిగ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో సాగిన ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని ఈ 30 సంవత్సరాల్లో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు ఎందరో అమరులయ్యారని ఎమ్మార్పీఎస్ నాయకులు అమరులయ్యారని అయినా పట్టు విడవ దేశ అత్యున్నత ఒప్పించి మెప్పించిన ఘనత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగదేనని అన్నారు దేశ అత్యున్నత న్యాయస్థానం ఎస్సీ వర్గీకరణ చేసుకోవచ్చని ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో అప్పుడే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారన్నారు తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలపడం సంతోషమని ప్రతి ఒక్క పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా రాములు గౌడ్



శంకర్పల్లి మేజర్ న్యూస్ (మార్చ్ 20) బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా రాములు గౌడ్ నియమి తుల య్యారు. బుధవారం రోజున రాములు గౌడ్ ను బిజెపి నాయ కులు ఘనంగా సన్మానించారు. చేవెళ్ల బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు అనంతరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు వాసుదేవ్, నాయకులు భయానంద్, డాక్టర్ వైభవ్ రెడ్డి శంకర్పల్లిలోని ఆయన నివాసంలో శాలువాతో సత్కరించారు. బిజెపి పార్టీకి గత కొన్ని సంవత్సరాలుగా ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా రాష్ట్ర పార్టీ పదవి ఆయనకు ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని వారు అన్నారు. బిజెపి పార్టీలో కష్టపడ్డ ప్రతివారికి గుర్తింపు ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ప్రవీణ్, భార్గవ్ రెడ్డి, జయసిం హారెడ్డి, దండు రామ్మోహన్, నరసింహ, గాలయ్య, కరుణాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రజల సమస్యలు పట్టించుకోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 19): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సమస్యలు పట్టించుకోవడం లేదని, దేశంలో ప్రధాని మోడీ పాలన నియంతృత్వపోకడలను ప్రదర్శిస్తుందని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె.రామస్వామి అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ 100వసంతాల వారోత్సవాల్లో భాగంగా రామన్నగూడ గ్రామంలో మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మక్బుల్ అధ్యక్షతన భారత కమ్యూనిస్టు పార్టీ జెండాను సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె.రామస్వామి జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అధిక ధరలను నియంత్రించాలని, కేంద్ర ప్రభుత్వం డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలను జీఎసీ పరిధిలోకి తీసుకువస్తామని చెప్పి విఫలమైందన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి సత్తిరెడ్డి, ఎ.ఐ.కె.ఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుధాకర్‌గౌడ్, గీత పనివాళ్ల సంఘం మండల కార్యదర్శి కృష్ణగౌడ్, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు శివ, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మంజుల, ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సభ్యురాలు మీనాక్షి, పెంటయ్య, యాదగిరి, బుచ్చయ్య, గ్రామ కార్యదర్శి పాపయ్య, బాలయ్య, అంజయ్య, కృష్ణయ్య, నాగేష్, నర్సింలు, వెంకటమ్మ, సుగుణమ్మ తదితరులు ఉన్నారు.

# బీజేఎంసీ 11 వ వార్డు దర్గా ఖలీజ్‌ఖాన్‌లో డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి

- మాజీ కార్పొరేటర్ అస్లాం బిన్ అబ్దుల్లా




గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 19): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 11 వ వార్డు పరిధిలోని దర్గా ఖలీజ్‌ఖాన్ న్యూ జెరూసలెం ప్రేయర్ హౌజ్ సమీపంలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని మాజీ కార్పొరేటర్ అస్లాం బిన్ అబ్దుల్లా అన్నారు. ఈ మేరకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థానికంగా డ్రైనేజీ సమస్య తీవ్రంగా మారిందన్నారు. దీంతో ప్రయాణాలు సాగించలేక ప్రజలు అవస్థలు పడుతున్నట్లు వివరించారు. ఈ మేరకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.మల్లేష్ యాదవ్, ఎండీ షనవాజ్, మహ్మద్ తాహేర్, పాస్టర్ జీ.జాన్, ఈ.రాములు, పి.రఘు, టి.జయరత్నం, టి.ఆశీర్వాదం, టి.రాజరత్నం, ఎండీ ఇబ్రహీం, ఎం.వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఒంటరితనం బరించలేక

## మన స్థాపానికి గురై యువకుడి ఆత్మహత్య



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మార్చి 19): కన్న తల్లితండ్రులు అనారోగ్యంతో మరణించారు.. దీంతో ఒంటరిగా జీవనం సాగిస్తున్న యవకుడు తన బాగోగులు చూసే వారు లే రనే మనస్థాపంతో రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన షాద్‌నగర్ పరిధిలో చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని రాయికల్ గ్రామానికి చెందిన సంద శ్రీనివాస్ (32) త ల్లితండ్రులు కొంత కాలం క్రితం అనారోగ్యం కారణంగా మృతి చెందారు. అప్పటినుండి ఒంటరి తనం అనుభవిస్తూ వస్తున్న శ్రీనివాస్ తన బాగోగులు చూసే వారు ఎవరూ లేకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురై బుధవారం తెల్లవారుజామున సోలీపూర్ సమీపంలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. రైల్వే స్టేషన్ మాస్టర్ అబుదేశ్ ఫిర్యాదు మేరకు రైల్వే కానిస్టేబుల్ డిల్లీ మల్లేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# పదవతరగతి పరీక్షల్లో నిబంధనలను పక్కాగా పాటించాల్సిందే..

- ఎగ్జామ్స్ స్క్వాడ్, నిర్వహణ
- అధికారులకు డీఈవో రేణుకా దేవి ఆదేశం




సమావేశంలో మాట్లాడుతున్న డిఈఓ రేణుకాదేవి

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (మార్చి 19)ః :-పదవ తరగతి పరీక్షల్లో నిబంధనలను పక్కాగా పాటించాల్సిందేనని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్,జెడ్పి సీఈవో సుదీర్ స్పష్టం చేశారు. బుధ వారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలోని సమావేశ మందిరంలో పదవ తరగతి పరీక్షల నిర్వహణ అధికారులు, స్క్వాడ్ బృందాల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాండూర్ లో 13 కేంద్రాల్లో జరిగే పరీక్షలకు 2271, మంది విద్యార్థులు హాజరవుతాయన్నారు. తాండూర్ లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా చర్యలు తప్పవన్నారు. పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలన్నారు. గురు వారం నుంచి ప్రారంభంకానున్న పదవ తరగతి బోర్డు, ఓపెన్ స్కూల్ పబ్లిక్ పరీక్షల నిర్వహణలో నిబంధనలన్నీ పక్కాగా పాటించాల్సిందేనన్నారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా, ఏ రూపంలో ఎవరు భాగస్వాములు అయినా కఠిన చర్యలకు బాధ్యులవుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ నాయక్, డి.ఎస్.పి బాలకృష్ణారెడ్డి, డీఈవో రేణుకా దేవి, సీఐ సంతోష్, ఎంపీడీవో విశ్వ ప్రసాద్, ఎమ్మార్వో తరసింగ్, ఎంఈఓ వెంకటయ్య గౌడ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

**ఎంఈఓ వెంకటయ్యగౌడ్**

తాండూర్‌లో టెన్త్ క్లాస్ సెంటర్ మొత్తము 13 టౌన్ 11 రూరల్ 2 మొత్తం విద్యార్థులు 2271 మంది విద్యార్థినీ విద్యార్థులు ఎగ్జామ్స్ అధికారులు 26 ఇన్విజి లెటర్స్ 126 మంది పాల్గొంటున్నారు విద్యార్థులకు కావలసిన ఏర్పాట్లు అన్నీ చేశాము క్లాస్ రూమ్ లో వాటర్ లో ఫ్యాన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



# నేడు పునరావాస, పునరుపాధి కల్పనపై గ్రామ సభలు

- అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 19)ః ప్యారడైజ్ జంక్షన్ నుండి శామీర్ పేట్ ఓఆర్ఆర్ జంక్షన్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం కోసం భూసేకరణ చేపడుతున్న నేపథ్యంలో, పునరావాస, పునరుపాధి కల్పనపై ఈ నెల 20న గ్రామసభలు నిర్వహించనున్నట్టు మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. విజయేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన విడుదల చేసిన పత్రికా ప్రకటన లో, అల్వాల్ మండలంలోని అల్వాల్, లోతుకుంట ప్రాంతాల్లో ఉదయం 10:30 గంటలకు గ్రామసభలు నిర్వహించబడతాయని వెల్లడించారు. సిద్ధార్థ వినాయక విద్యానికేతన్, ఐటీఐ కళాశాలలో ఈ సమావేశాలు జరగనున్నాయి .అదేరోజు శామీర్ పేట్ మండలంలోని హకీంపేట్, దేవరయంజాల్, తూముకుంట గ్రామాల్లో ఉదయం 11:30 గంటలకు తూముకుంట మున్సిపల్ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ భూసేకరణ ప్రక్రియపై ఎవరైనా అభ్యంతరాలు లేదా సమస్యలు కలిగి ఉంటే, సంబంధిత గ్రామసభలకు హాజరై తమ అభిప్రాయాలను వెల్లడించాలని అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి సూచించారు.

# పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నుల పంపిణీ...



విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేస్తున్న సంఘ నాయకులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 19)ః
కుల్కచర్ల మండల పరిధిలోని కుస్మసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జి ప్రభాకర్ స్థానిక జై భీమ్ యువజన సంఘం ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ జై భీమ్ యువశక్తి యువజన సంఘం అధ్యక్షులు పుర్ర బాబు, వివేకానంద సంఘం అధ్యక్షులు ఈడిగి రాములు, గ్రామ పెద్దలు పుర్ర చంద్రయ్య, కేశవులు, వడ్డే రాములు, సాయన్న, పులి యాదయ్య, డేగ శ్రీను, పి. యాదయ్య, పి.మైసయ్య, వడ్డే తిరుమలయ్య, మహమ్మదాబాద్ సత్యం, బి. శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి...



సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 19)ఃగ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని పిఏసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, డిసిసి ఉపాధ్యక్షుడు బొలుసాని భీంరెడ్డి అన్నారు. బుధవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ.5లక్షల విలువగల సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామిణ ప్రాంతాల అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగుతుందని చెప్పారు. ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సహకారంతో ప్రతి గ్రామానికి రవాణా సౌకర్యం కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎల్లయ్య, స్థానిక నాయకులు వెంకటేశం, భాను, మురళి, బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

# బాచుపల్లిలో సహజ పోలీ క్లినిక్, బుచ్చిబాబు ఫస్ట్ ఎయిడ్ సెంటర్ సీజ్

- అనుమతులు లేని వైద్య కేంద్రాలపై డిఎంఅండ్ హెచ్ ఓ ఉక్కుపాదం



క్లీనిక్‌ను సీజ్ చేస్తున్న దృశ్యం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 19)ః క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ఉల్లంఘనలపై మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా వైద్య - ఆరోగ్యశాఖ అధికారిణి డా. సీ. ఉమా గౌరి నేతృత్వంలో జిల్లాలోని బాచుపల్లిలోని సహజ పోలీ క్లినిక్, బుచ్చిబాబు ఫస్ట్ ఎయిడ్ సెంటర్ పై దాడి నిర్వహించి,సీజ్ చేసి,బుధవారం అక్రమ వైద్య సేవలను నిలిపివేశారు.తనిఖీలో అర్హతలేని వ్యక్తులు నకిలీ ఫిజీషియన్లుగా మారి, అనుమతిలేని వైద్య చికిత్సలు అందిస్తూ, యాంటీబయాటిక్స్ రాయడం, ఇన్ఫ్యూషన్లు ఇవ్వడం, నిబంధనలకు విరుద్ధంగా ఆలోపథిక్ మందులు సరఫరా చేయడం వంటి అక్రమాలు వెలుగుచూశాయి. నిర్వాహకులు చట్టపరమైన నిబంధనలను ఉల్లంఘిస్తూ, అనధికార వైద్యసేవలు కొనసాగిస్తున్నట్లు ధృవీకరించబడింది.జిల్లా వైద్య - ఆరోగ్యశాఖ అధికారిణి డా. సీ. ఉమా గౌరి మాట్లాడుతూ, అక్రమ వైద్యసేవలపై కఠిన చర్యలు తప్పవు. ప్రజల ఆరోగ్య భద్రత కోసం నిరంతరం తనిఖీలు కొనసాగిస్తాం అని పేర్కొన్నారు.




నోటీసులు అంద జేస్తున్న దృశ్యం

# మండలంలోని రాళ్లగుడిపల్లి లచ్చన్న నాయక్ తండాకు చెందిన ముగ్గురు వ్యక్తులను బైండోవర్



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (మార్చి 19)ః మోమిన్ పేట మండల పరిధిలోని రాళ్లగుడపల్లి లచ్చన్నయ్య తండాకు చెందిన వ్యక్తులను బుధవారం నాడు బైండోవర్ చేసినట్లు తాసిల్దార్ ఆర్ మనోహర్ చక్రవర్తి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో చేసిన నేరాలకు సంబంధించి ముగ్గురు వ్యక్తులను తాసిల్దార్ కార్యాలయంలో బైండోవర్ చేసినట్లు తాసిల్దార్ తెలిపారు.

# విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలి

## తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్



విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు అందిస్తున్న తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్

కొడంగల్, మార్చి 19 (మేజర్ న్యూస్): పదో తరగతిలో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలని కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్ సూచించారు. బుధవారం కొడంగల్ మున్సిపల్ పరిధిలోని పాత కొడంగల్ గిరిజన గురుకుల పాఠశాలలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో పదో తరగతి గేమ్ చేజర్ అని, ప్రతీ ఒక్కరూ మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు పేరు తీసుకురావాలన్నారు. ఎలాంటి వత్తిడికి గురి కాకుండా పరీక్షలు రాయాలని తెలిపారు. పాఠశాలలో వంట గది, బియ్యం, కూరగాయలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఉన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో గ్రామీణ రోడ్లకు మహర్ధశ



కొడంగల్, మార్చి 19 (మేజర్ న్యూస్): కొడంగల్ ప్రాంతాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో గ్రామీణ ప్రాంత రోడ్లకు మహర్ధశ వచ్చిందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ అన్నారు. బుధవారం కొడంగల్ మున్సిపల్ పరిధిలోని పాత కొడంగల్ నుంచి ఎక్క చెరువు తండా వరకు మంజూరైన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ తిరుపతిరెడ్డి చొరవతో గ్రామీణ రోడ్లకు మహర్ధశ వచ్చిందని తెలిపారు. అన్నీ రంగాల్లో వెనకబా టుకు గురైన కొడంగల్ ప్రాంతం అభివృద్ధి వైపు దూసుకువెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ శంకర్‌నాయక్, మాజీ సర్పంచ్ శ్రీని వాస్‌రెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు తార్యానాయక్, బుగ్గప్ప, పాండునాయ క్, మోతిలాల్‌నాయక్, సుభాష్‌నాయక్, రాములు, రాములు, శివశంకర్, క్రిష్ణయ్య, శంకరయ్య, మోహన్, రమేశ్, మల్లేశ్, గేమ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.